PRGI NO: TGTEL/25/A2356
# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

ఆదివారం 11-01-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 131 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## జల వివాదాలు
## మనమే పరిష్కరించుకుందాం





### చంద్రబాబుకు రేవంత్ విజ్ఞప్తి

- రాజకీయాలకు అతీతంగా: నీళ్ల సమస్యను రాజకీయ కోణంలో కాకుండా, ప్రజల ప్రయోజనాల దృష్ట్యా పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.
- కోర్టుల కంటే చర్చలే ముఖ్యం: సమస్యలను కోర్టుల ద్వారా కాకుండా, సామరస్యంగా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలన్నది తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు.
- నీళ్లే ప్రాధాన్యత: "తెలంగాణకు పంచాయితీలు (వివాదాలు) వద్దు.. నీళ్లే కావాలి" అని తన ప్రాధాన్యతను చాటారు.

### కర్నూలు బస్సు ప్రమాదం తరహాలో.. రాయచోటిలో మరో దుర్ఘటన



రాయచోటి: అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని గాలివీడు రింగ్‌రోడ్డు కూడలిలో శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మదనపల్లి నుంచి కడపవైపు వెళుతున్న కంటైనర్ వాహనం ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో కంటైనర్ ముందు భాగంలో ద్విచక్ర వాహనం ఇరుక్కు పోయి.. 20 మీటర్ల దూరం ఈడ్చుకెళ్లింది. ద్విచక్ర వాహనం పెట్రోల్ ట్యాంక్ పగిలి కంటైనర్ వాహనానికి మంటలు అంటుకున్నాయి. ద్విచక్ర వాహనంపై వెళుతున్న శ్రీనివాసులు (48) అక్కడికక్కడే మృతి చెందారు.

పేజి 2లో

### శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రూ.14 కోట్ల విలువైన గంజాయి పట్టివేత



హైదరాబాద్: శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కస్టమ్స్ అధికారులు తనిఖీలు చేపట్టగా.. ఖతార్ నుంచి వచ్చిన విమానంలో 14 కిలోల హైడ్రోఫోనిక్ గంజాయిని పట్టుకున్నారు. దీని విలువ రూ.14కోట్లు ఉంటుందని అంచనా. గంజాయి తరలిస్తున్న ఇద్దరిని అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## పిఠాపురం వచ్చి గొడవలు చేద్దామనుకుంటే ఏరివేస్తా: పవన్‌కల్యాణ్



2లో

- ఏరివేస్తా: పిఠాపురంలో కావాలని గొడవలు సృష్టించి, అశాంతిని రేపాలని చూసే వారిని ఇక్కడే ఉండి ఏరివేస్తానని పవన్ కల్యాణ్ హెచ్చరించారు.
- శాంతిభద్రతలు: తనను లేదా పార్టీని తిట్టినా భరిస్తానని, కానీ ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే వారిని మాత్రం క్షమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పోలీసు యంత్రాంగం కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం సీరియల్ స్నాచర్‌గా వ్యవహరిస్తోంది:



2లో

- కాంగ్రెస్ ప్రభుత్వం సీరియల్ స్నాచర్‌గా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు.

### డాక్టర్ సుధాకర్ కుమారుడికి ఉద్యోగం..

**కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం: అనిత**

- గతంలో సహకార శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ సుధాకర్ కుమారుడు లలిత్ ప్రసాద్ కు పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.
- ఆయనను గ్రూప్-2 కేడర్ కింద రెవెన్యూ శాఖలో డిప్యూటీ తహసీల్దార్‌గా నియమిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపింది.



## ఐదో రోజూ నష్టాలే..
## 25,700 దిగువకు నిఫ్టీ



## 7.83 లక్షల మందికి వైకుంఠ ద్వార దర్శనం..



**44లక్షల లడ్డూల విక్రయం: తితిదే ఛైర్మన్**

తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) పరిధిలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమష్టి కృషితోనే వైకుంఠ ద్వార దర్శనాలు విజయవంతం చేశామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. వైకుంఠద్వార దర్శనాలు విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా తిరుమలలో అత్యంత వైభవంగా వైకుంఠద్వార దర్శనాలు నిర్వహించినట్లు చెప్పారు. రికార్డు స్థాయిలో 7.83 లక్షల మంది భక్తులు వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా తితిదే కల్పించిన ఏర్పాట్లపై 93 శాతం మంది భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారని వెల్లడించారు. ఈ మేరకు తిరుమలలో తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఎస్పీ సుబ్బరాయుడు, తితిదే సీవీఎస్‌వో మురళీకృష్ణతో కలిసి బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడారు.

## నేనున్నా.. కష్టపడి బాగా చదువుకోండి..



నవీన్, అజయ్‌లకు చెక్కు అందజేస్తున్న కేసీఆర్

'ఎలాంటి ఆపద వచ్చినా అండగా నేనుంటా. కష్టపడి బాగా చదువుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలి బిడ్డా..' అంటూ మాజీ సీఎం కేసీఆర్ నిరుపేద విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో ఇటీవల జరిగిన విద్యుత్తు ప్రమాదంలో సత్తయ్య అనే రైతు మృతి చెందారు. ఆయన కుమారుడు నవీన్ బీటెక్ చదువుతున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో చదువు ఆపేసే పరిస్థితి వచ్చింది. ఇదే గ్రామానికి చెందిన మరో నిరుపేద రైతు పెద్దోళ్ల సాయిలు కొన్నేళ్ల కిందట మృతి చెందారు. ఆయన కుమారుడు అజయ్ ఇంజినీరింగ్ విద్యార్థి.

# సంపాదకీయం

## దేశానికి అవసరమైన మందు సార్వజనీన ఆరోగ్య సంరక్షణ

కొత్త సంవత్సరం రాకతో మనలో కొత్త ఆశలు మోసులెత్తుతాయి. మెరుగైన భవిష్యత్తు ఉంటుందన్న ఆకాంక్షలు, మన చుట్టూ ఉన్న ప్రపంచంలో మెరుగైన జీవితాలు సాధ్యపడతాయన్న ఆశలు కలుగుతాయి. నూతన సంవత్సరం సందర్భంగా ఎంతో ఆశావహంగా గడుపుదామనుకుంటాంగానీ మన చుట్టూ నిరాశాజనకమైన వాతావరణం అలముకుని ఉంది. ప్రపంచ పర్యావరణంలో ప్రతికూల మార్పులు, సాయుధ ఘర్షణలు, వాణిజ్య యుద్ధాలు, పొంచి ఉన్న అంటువ్యాధులు, తీవ్రతరమవుతున్న ఆర్థిక అసమానతలు, సంకుచిత దేశభక్తి మాటున చెలరేగుతున్న విద్వేషపు జాతి హననాలు, వర్ణ వివక్ష వంటి అనేక సమస్యలు, సంక్షభాల నడుమ కూడా మన చుట్టూ ఉన్న ప్రపంచం శాంతి, సౌభాగ్యాలతో విలసిల్లుతుందన్న ఆశాభావం జనాల్లో నెలకొని ఉన్నది.

ఆయురారోగ్యాలతో వర్ధిల్లమని మనం దీవిస్తుంటాం. అయితే మన ఆరోగ్య రంగం పరిస్థితి ఎలా ఉంది? ప్రభుత్వ వైద్య సేవలు ఏ మేరకు ఆశాజనకంగా ఉన్నాయి. అన్న ప్రశ్న అదే రంగంలో పనిచేస్తున్న నాకు ఎదురవుతుంది.

కెనడా లోని అల్‌బెర్టా రాష్ట్రంలోని ఓ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ వైద్యం కోసం వచ్చి 8 గంటలు వేచి చివరికి ప్రాణాలు కోల్పోయిన 44 ఏళ్ళ భారతీయ మూలాలు కలిగిన వ్యక్తి విషాద కథనం మనం విన్నాం. మన దేశంలోనూ అలాంటి పరిస్థితులే నెలకొని ఉన్నాయి. వైద్యుడు అందుబాటులోకి వచ్చే లోపే ప్రాణాలు కోల్పోతున్న పేషెంట్ల సంఖ్య తక్కువేమీ కాదు.

ఇక డబ్బుగల వారికి జబ్బు చేసినా ప్రైవేటు ఆసుపత్రులలో ఎంత ఖర్చు చేసయినా తగిన వైద్యం పొందగలుగుతున్నారు. ఈ మధ్యనే ఒక బడా కార్పొరేట్ ఆసుపత్రి తన ఆదాయం ప్రతి రోగికి తలసరిన 9 శాతం పెరిగి సుమారు లక్ష డెబ్భై వేల రూపాయలకు పైగా గిట్టుబాటు అవుతున్నదని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరంలో రెండవ త్రైమాసిక ఆర్జన వివరాలు ఆ కార్పొరేట్ ఆసుపత్రిలో పెట్టుబడులు పెట్టిన వాటాదారులకు వీనుల విందుగా ఉండి ఉంటాయిగానీ మనకు తీవ్ర ఆందోళన కలిగిస్తాయి.

ప్రజారోగ్య సంరక్షణ పట్ల నాకు ఉన్న అనురక్తి దృష్ట్యాౌప్రభుత్వం సార్వజనీన ప్రజారోగ్య సంరక్షణ కోసం కేవలం మాటలకే పరిమితమైతే సరిపోదనిపిస్తుంది. ఈ విశాల భూభాగంలో నివసించే ప్రతి పౌరుడికీ కావాల్సిన సకల వైద్య సేవలు సులువుగా అందుబాటులోకి తీసుకు రావడానికి ప్రభుత్వం సుధృడమైన కృషి చేపట్టాలి.

ఆరోగ్యవంతమైన జనాభా దేశానికి ఎనలేని పెట్టుబడి అని ప్రభుత్వం గ్రహించాలి. అంతేగాక ఆరోగ్యాన్ని మానవ హక్కుగా పరిగణించాలి. ఆ హక్కును పరిపుష్టం చేసే నైతిక లక్ష్యంతో, భౌగోళిక, ఆర్థిక అడ్డంకులను అధిగమించి పౌరులందరికీ సార్వజనీన వైద్య సౌకర్యం కల్పించేలా ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించాలి. ప్రభుత్వం కల్పించాల్సిన ఆరోగ్య సేవలు విస్తృతంగా ఉండాలి. రోగ నివారణ, రోగ నిర్ధారణ, తగిన సమయంలో తగిన వైద్యం అందేలా చూడడం, అవసరమైన మేరకు ఆసుపత్రిలో సంరక్షణ కల్పించడం, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం గురించి పెద్ద ఎత్తున ప్రచారం చెయ్యడం వంటి అంశాలన్నీ నెరవేర్చాలి.

కఠోర వాస్తవాలు

క్రియాశీల, సమత్వ, సహానుభూతితో కూడినౌఆర్థికంగా అందరికీ మెరుగైనౌఆరోగ్య వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రాథమిక ఆరోగ్య సేవలను బలోపేతం చెయ్యడం మౌలికమైన అవసరమని గుర్తించాలి. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆర్థికంగా, మానవ వనరుల పరంగా అత్యంత పటిష్టంగా ఇంటింటికీ వైద్య సేవలు, అందించేంత శక్తివంతంగా ఉండాలి. వీటిని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలుగా, విశాల వేదికగా మలచడం ద్వారా అనేకానేక మానవాభివృద్ధి కార్యక్రమాలకు వీటినే మందుపీఠిన ఉండేలా రూపొందించవచ్చు.

అయితే ప్రాథమిక ఆరోగ్య సేవలు విడిగా మనజాలవు. కొంత మందికి మరింత మెరుగైన వైద్యం అవసరం పడుతుంది. తీవ్రమైన, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు తగిన వైద్యం అందించేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుబంధంగా సెకండరీ లేదా ప్రాంతీయ వైద్య సేవలు కూడా అందుబాటులోకి తీసుకురావాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 'రిఫరల్' కేంద్రాలుగా పని చెయ్యాలి. అవసరమైన వారికి మెరుగైన, అధునాతన వైద్య సేవలు అందేలా చూడడంతో పాటు ఆసుపత్రి నుండి తిరిగి ఇంటికి వచ్చేశాక కూడా వైద్య పర్యవేక్షణ కొనసాగేలా చూడాలి. ఇదీ ఆదర్శవంతమైన ఆరోగ్య వ్యవస్థ నమూనా. కాని ప్రస్తుతం మన ఆరోగ్య వ్యవస్థ ఈ నమూనాకు అత్యంత దూరంలో ఉందనేది కఠోర వాస్తవం.

మన దేశంలో గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య సేవలు అస్తుబిస్తుగా ఉన్నాయి. గిరిజన గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సేవల అందుబాటు చాలా బలహీనంగా ఉన్నది. ఇక 'జాతీయ ఆరోగ్య కార్యక్రమం'లో తమ స్థానం ఏమిటో తెలియని అయోమయ స్థితిలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ఈ నేషనల్ హెల్త్ మిషన్‌కు కేంద్ర ప్రభుత్వం కేటాయించే నిధులలో కోతలు పడుతున్నకొద్దీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ డోలాయమాన పరిస్థితులను ఎదుర్కొంటున్నది.

గత డిసెంబర్‌లో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి ప్రతి 2000 మంది జనాభాకు 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు' నెలకొల్పుతామంటూ చేసిన ప్రకటన మూలంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు బలోపేతం అవుతాయనే ఆశ చిగురించే అవకాశముంది. వివిధ రాష్ట్రాలలో ఇప్పటికే ఈ ఆరోగ్య మందిరాలను నెలకొల్పారుగానీ సెకండరీ/ప్రాంతీయ ఆరోగ్య కేంద్రాలతో వీటిని పూర్తి స్థాయిలో అనుసంధానం చెయ్యలేదు. అలాగే 'రిఫరల్ వ్యవస్థ కూడా చాలా బలహీనంగా ఉన్నది.ఇక ప్రభుత్వ ప్రాయోజిత హెల్త్ ఇన్సూరెన్స్ పథకం 'ప్రధానమంత్రి జన ఆయుష్ యోజన' (పిఎం.జె.ఎ.వై) ఆసుపత్రిలో 'ఇన్-పేషెంట్' ఖర్చులకు పూచీ పడుతుంది కానీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యసేవల ఖర్చులను

## 7.83లక్షల మందికి వైకుంఠ ద్వార దర్శనం.. 44లక్షల లడ్డూల విక్రయం: తితిదే ఛైర్మన్

మొదటి పేజీ తరువాయి

"2023లో 6.47 లక్షల మంది, 2024లో 6.83 లక్షల మంది భక్తులు వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. గతేడాదితో పోల్చితే ఈసారి లక్ష మంది భక్తులు అధికంగా దర్శనం చేసుకున్నారు. 10 రోజుల్లో రూ.41 కోట్లు హుండీ ఆదాయం సమకూరింది. 44 లక్షల లడ్డూలు విక్రయించారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది 10 లక్షల లడ్డూలు అదనంగా విక్రయించాం. గతేడాది కంటే 27 శాతం అదనంగా భక్తులకు అన్నప్రసాదాలు అందించగలిగాం. 50టన్నుల సంప్రదాయ పుష్పాలు, 10 టన్నుల పండ్లు, 4 టన్నుల కట్ ఫ్లవర్స్‌తో అలంకరణలు అద్భుతంగా చేశాం. కల్యాణకట్ట సేవలు, పారిశుద్ధ్యం, వైద్య సేవల ఏర్పాట్లు భక్తులకు ఎంతో ఉపయోగపడ్డాయి. ప్రణాళిక ప్రకారం క్యూలైన్ల వద్ద మార్పులు చేయడం ద్వారా అంచనా కంటే అధిక సంఖ్యలో భక్తుల వైకుంఠ ద్వార దర్శనాలు చేసుకున్నారు" అని బీఆర్ నాయుడు తెలిపారు.

శ్రీవాణి ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్‌కు విశేష స్పందన..

శ్రీవాణి ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్‌కు భక్తుల నుంచి విశేష ఆదరణ వస్తోందని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమలలో ఆఫ్‌లైన్‌లో జారీ చేసే 800 శ్రీవాణి దర్శన టికెట్లను ఇవాల్టి నుంచి ప్రయోగాత్మకంగా ఆన్‌లైన్ విధానంలో జారీ చేయాలని తితిదే నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఇవాళ ఉదయం 9 గంటలకు ఆన్‌లైన్‌లో శ్రీవాణి దర్శన కోటా టికెట్లను తితిదే విడుదల చేసింది. కోటా విడుదల చేసిన 7 నిమిషాల్లోనే 800 టిక్కెట్లు బుకింగ్ చేసుకున్నారు. టికెట్లు పొందిన భక్తులకు ఇవాళ సాయంత్రం 4 గంటలకు శ్రీవారి దర్శనం కల్పించనున్నారు. తిరుపతి ఎయిర్‌పోర్టులో యథవిధిగా ఆఫ్‌లైన్ కరెంట్ బుకింగ్ విధానం (రోజుకు 200 శ్రీవాణి టికెట్లు) కొనసాగుతుందని తితిదే తెలిపింది.

## డాక్టర్ సుధాకర్ కుమారుడికి ఉద్యోగం..

మొదటి పేజీ తరువాయి

అమరావతి: వైకాపా ప్రభుత్వ హయాంలో వేధింపులతో మృతిచెందిన డాక్టర్ సుధాకర్ కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌కు హోంమంత్రి అనిత ధన్యవాదాలు తెలిపారు. సహకార శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సుధాకర్ కుమారుడు లలిత్‌ప్రసాద్‌కు ఉద్యోగ హోదా పెంచి గ్రూప్-2 సేవల కింద రెవెన్యూ శాఖలో డిప్యూటీ తహసీల్దారుగా నియమించింది. ఈ నేపథ్యంలో అనిత స్పందించారు.

మాస్క్ అడిగినందుకు జగన్ ప్రభుత్వం ఆనాడు సుధాకర్‌ను ఎంతలా చిత్రహింసలకు గురిచేసిందో ప్రజలంతా చూశారని అనిత అన్నారు. ఆయనతో పాటు ఆ కుటుంబం పడిన మానసిక వేదనను ప్రత్యక్షంగా చూశానని గుర్తుచేశారు. జగన్ దురహంకారానికి బలైన సుధాకర్‌ను తిరిగి తీసుకురాలేమని.. ఆయన కుమారుడికి డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించడం దళితుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు బాధ్యత తీసుకుని సుధాకర్ కుటుంబానికి న్యాయం చేశారన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం సీరియల్ స్నాచర్‌గా వ్యవహరిస్తోంది:

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం సీరియల్ స్నాచర్‌గా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ఉర్దూ వర్సిటీ భూములకు సంబంధించి ప్రభుత్వ నోటీసుల నేపథ్యంలో నందినగర్‌లో విద్యార్థులతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో కేటీఆర్ మాట్లాడారు.

"ప్రభుత్వం భూములు లాక్కోవడం ఇదే మొదటిసారి కాదు. జయశంకర్ వ్యవసాయ వర్సిటీ నుంచి 100 ఎకరాలు తీసుకున్నారు. విద్యార్థులు పోరాడినా ఆందోళనను అణచివేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోనూ ఇదే విధమైన భూదందా చేశారు. అక్కడ 400 ఎకరాలు తీసుకునేందుకు యత్నించారు. సుప్రీంకోర్టు సీజే సుమోటోగా తీసుకుని ఆదేశాలు ఇచ్చేవరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదు"అని కేటీఆర్ అన్నారు.


## నేనున్నా.. కష్టపడి బాగా చదువుకోండి..

మొదటి పేజీ తరువాయి

వీరి దీన పరిస్థితి తెలుసుకున్న కేసీఆర్ పిలిపించి మాట్లాడారు. ఆ విద్యార్థులు, తల్లులు గురువారం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రానికి రాగా చెక్కులను అందజేశారు. ఉన్నత చదువులకయ్యే ఖర్చంతా భరిస్తానని భరోసా ఇచ్చారు.

## ఐదో రోజూ నష్టాలే.. 25,700 దిగువకు నిఫ్టీ

మొదటి పేజీ తరువాయి



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఐదో రోజూ నష్టాల్లోనే ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలు, ఎఫ్ఐఐల అమ్మకాలు ప్రభావం చూపాయి. ముఖ్యంగా రియల్టీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఆటో స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 600 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ మళ్లీ 25,700 దిగువకు చేరింది. గడిచిన ఐదు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 2,200 పాయింట్లకు పైగా పతనమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌లపై ఆ దేశ సుప్రీంకోర్టు నేటి (శుక్రవారం) రాత్రి తీర్పు వెలువరించనుంది. ఒకవేళ ఆయనకు వ్యతిరేకంగా తీర్పు వస్తే మన మార్కెట్లకు ఊరట కలుగుతుంది. అనుకూలంగా తీర్పు వస్తే ఆయా దేశాలపై మరిన్ని టారిఫ్‌లు విధించేందుకు ఊతం ఇచ్చినట్లు అవుతుంది. ఇది మార్కెట్లకు ప్రతికూల అంశం. ఈ నేపథ్యంలో ఈ వారాంతంలో మదుపర్లు అప్రమత్తత పాటించారు.సెన్సెక్స్ ఈ రోజు ఉదయం 84,022.09 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,180.96) నష్టాల్లో ప్రారంభమైంది. ఉదయం కాసేపు లాభాల్లో కదలాడిన సూచీ.. తర్వాత నష్టాల్లోకి జారుకుంది. మధ్యాహ్నం తర్వాత మరింత అమ్మకాల ఒత్తిడి ఎదురైంది. ఇంట్రాడేలో 83,402.28 వద్ద కనిష్ఠాలను తాకిన సూచీ.. చివరకు 604.72 పాయింట్ల నష్టంతో 83,576.24 వద్ద ముగిసింది. నిఫ్టీ 193.55 పాయింట్ల నష్టంతో 25,683.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.16గా ఉంది.సెన్సెక్స్ 30 సూచీలో ప్రధానంగా ఎన్టీపీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, అదానీ పోర్ట్స్, భారతీ ఎయిర్‌టెల్, సన్‌ఫార్మా షేర్లు నష్టపోయాయి. ఏషియన్ పెయింట్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బీఈఎల్, రిలయన్స్, ఎటెర్నల్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 62.12 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4,471 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## పిఠాపురం వచ్చి గొడవలు చేద్దామనుకుంటే ఏరివేస్తా:

మొదటి పేజీ తరువాయి



పిఠాపురం: పిఠాపురంలో ఏ చిన్న సంఘటన జరిగినా వైరల్ చేస్తున్నారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. పిఠాపురంలో కొబ్బరాకు, తాటాకు పడినా ఏదో జరిగిందని ప్రచారం చేస్తున్నారని అసహనం వ్యక్తంచేశారు. అవాస్తవాలను వైరల్ చేయడం మానుకోవాలని హితవు పలికారు. పిఠాపురంలో నిర్వహించిన 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు పలు స్టాళ్లను మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్‌తో కలిసి ఆయన సందర్శించారు. "పిఠాపురం సంక్రాంతి ఉత్సవాలకు చిరునామా కావాలి. ఈ పండుగ అన్ని మతాలు జరుపుకొనే స్థాయికి ఎదగాలి. తెలంగాణకు ఆంధ్రా ప్రాంత ప్రజల ప్రేమను తీసుకెళ్లాలి. అక్కడి సోదరీమణులను సంక్రాంతికి ఆహ్వానించి.. వారికి గోదావరి జిల్లాల ఆతిథ్యన్ని రుచి చూపాలి. సంక్రాంతి అంటే కోడిపందేలు, జూదాలు మాత్రమే కాదు. ఈ సరదాలను నేను కాదనడం లేదు.. చేసేవాళ్లు చేసుకోండి. కానీ వాటికే పరిమితం కాకూడదు. పిఠాపురం.. దేశానికి చాలా కీలకమైన శక్తిపీఠం. శ్రీపాద శ్రీవల్లభుడు వెలసిన నేల ఇది. ఇక్కడి నుంచి నేను పోటీ చేయడం భగవంతుడి సంకల్పం. పిఠాపురం అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాం. నన్ను బలోపేతం చేస్తే మరింతగా పనిచేస్తా. అధికారం ఉన్నా లేకపోయినా ఆఖరి శ్వాస వరకు ఇక్కడి ప్రజల కోసం పనిచేస్తాను. పులివెందులలో సొంత బాబాయ్‌ని చంపినా అది వార్త కాదు.. పిఠాపురంలో స్కూల్ పిల్లలు కొట్టుకున్నా అది పెద్ద వార్త అవుతుంది. పిఠాపురం వచ్చి గొడవలు చేద్దామనుకుంటే ఇక్కడ కూర్చొని ఏరివేస్తాను. గత ప్రభుత్వంలో బూతులు తిట్టడం, కేసులు పెట్టడం చేశారు. పిఠాపురంలో మళ్లీ అలాంటివి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. శాంతి భద్రతల విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలి. నా మాటలు మెత్తగా.. చేతలు గట్టిగా ఉంటాయి. నన్ను అన్నా.. పార్టీని అన్నా భరిస్తా. ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే వారిని మాత్రం క్షమించను. సీఎం చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి చాలా అవసరం. కూటమి నేతలు పొత్తులను బలహీనం చేసే ప్రయత్నం చేయొద్దు. ప్రజలను ఎలా కాపాడాలి అనే అంశంపై నాకు, చంద్రబాబుకు పూర్తి అవగాహన ఉంది" అని పవన్ అన్నారు.

## కర్నూలు బస్సు ప్రమాదం తరహాలో.. రాయచోటిలో మరో దుర్ఘటన

మొదటి పేజీ తరువాయి

సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. ఐరన్ లోడ్‌తో వెళుతున్న కంటైనర్ ముందు భాగం పూర్తిగా కాలిపోయింది. ఇటీవల కర్నూలులో జరిగిన బస్సు ప్రమాద ఘటన తరహాలోనే ఈ ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు తెలిపారు. మృతి చెందిన శ్రీనివాసులు.. స్వస్థలం రాయచోటి మండలం కంచరపల్లెగా పోలీసులు గుర్తించారు. మృతుడి భార్య ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లింది. ముగ్గురు పిల్లలతో కలిసి జీవనం సాగిస్తున్న శ్రీనివాసులు దుర్మరణం కుటుంబీకులను విషాదంలోకి నెట్టింది. ప్రమాద ఘటనపై పట్టణ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## జల వివాదాలు మనమే పరిష్కరించుకుందాం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉండకూడదనే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా నీళ్ల సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పారు. కోర్టుల్లో కాకుండా.. మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ నీళ్ల సమస్యపై స్పందించారు. జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు.

"పంచాయితీ కావాలా.. నీళ్లు కావాలా.. అని నన్ను అడిగితే తెలంగాణకు నీళ్లే కావాలని చెబుతా. వివాదాలు కావాలా.. పరిష్కారం కావాలా.. అని అడిగితే పరిష్కారం కావాలని చెబుతా. మన సమస్యలను మనమే సామరస్యంగా పరిష్కరించుకుందాం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ వేదికగా ఓ విజ్ఞప్తి చేస్తున్నా. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టకండి. ఇలా అడ్డంకులతో కేంద్ర ప్రభుత్వం నిధులు రావడం లేదు. రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోంది. మేం వివాదాలు కోరుకోవడం లేదు. పరిష్కారం కోరుకుంటున్నాం. రాజకీయ ప్రయోజనాలు కాదు.. ప్రజల ప్రయోజనాలు కోసం ఆలోచిస్తున్నాం. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం ఉండాలి. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయి. ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు.. ఏ రాష్ట్రమైనా సరే మేం వివాదాలు కోరుకోవడం లేదు. ఈ విషయంలో ఏపీ సర్కారు ఒక్క అడుగు ముందుకు వేస్తే.. తెలంగాణ 10 అడుగులు ముందుకు వేస్తుంది" అని సీఎం హామీ ఇచ్చారు.

ప్రపంచ నగరాలతో పోటీ..

" ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతోంది. సుజెన్ మెడికేర్ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తోంది. పెట్టుబడులకు లాభం వచ్చేలా ప్రభుత్వ ప్రణాళికలు ఉన్నాయి. ప్రపంచ స్థాయి దేశాలతో తెలంగాణ పోటీపడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం మన రాష్ట్రంలో ఉంది. పెద్ద కంపెనీలకు సీఈవోలుగా ఉన్నది మన దేశం వాళ్లే" అని సీఎం అన్నారు.

# 3 హాస్పిటళ్లు.. 30 మెడికల్ క్యాంపులు.

- మేడారంలో వైద్య సేవల కోసం ఏర్పాటు.
- జాతరకు వెళ్లే రూట్లలో మరో 42 క్యాంపులు.
- 35 అంబులెన్సులు.. 3,199 మంది సిబ్బందితో వైద్య సేవలు.
- ఏర్పాట్లపై అధికారులతో మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష.

మేకార్తి దినపత్రిక జనవరి 10 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. చిన్నపాటి అనారోగ్య సమస్య వచ్చినా తక్షణం స్పందించి వైద్యం అందించేలా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మేరకు శనివారం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతర ఏర్పాట్లపై పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రూపొందించిన ప్రణాళికను మంత్రి పరిశీలించారు. ఇప్పటికే లక్షల మంది భక్తులు ముందస్తుగానే జాతరకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే గద్దెల వద్ద, జంపన్న వాగు సమీపంలో, ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద 3 వైద్య శిబిరాలను ప్రారంభించామని అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల సంఖ్య పెరుగుతున్నందున జాతర పరిసరాలలో మరిన్ని మెడికల్ క్యాంపులను ముందస్తుగానే ప్రారంభించాలని అధికారులకు మంత్రి సూచించారు. భక్తులు మేడారం బయలుదేరిన దగ్గరి నుంచి.. అమ్మవార్లను దర్శించుకుని క్షమంగా ఇళ్లకు చేరేంత వరకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. మేడారం చేరుకునే అన్ని రూట్లలోనూ మెడికల్ క్యాంపులు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. 50 పడకల ప్రధాన హాస్పిటల్ జాతరలో అత్యవసర వైద్య సేవల కోసం మేడారంలోని టీటీడీ కల్యాణ మండపంలో 50 పడకలతో కూడిన ప్రధాన హాస్పిటల్ (శ్రీ సమ్మక్క సారలమ్మ వైద్యశాల) ఏర్పాటు చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. దీనికి అదనంగా జంపన్న వాగు, ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద 6 పడకల సామర్థ్యంతో రెండు మినీ హాస్పిటళ్లు, జాతర పరిసరాల్లో 30 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎనిమిది రూట్లలో క్యాంపులు వివిధ జిల్లాల నుంచి భక్తులు వచ్చే 8 ప్రధాన రూట్లలో, ఎక్కడా వైద్య సేవలకు లోటు రాకూడదని మంత్రి సూచించారు. ఇందుకోసం 42 ఎన్-రూట్ (జుఅ-తీశీబ్వ) మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా హనుమకొండ - మేడారం రూట్‌లో అత్యధికంగా 9 క్యాంపులు, ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే భక్తుల కోసం 6 క్యాంపులు, భద్రాచలం రూట్‌లో 5 క్యాంపులు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. 3,199 మందితో వైద్య సైన్యం గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి భారీగా వైద్య సిబ్బందిని మోహరించాలని మంత్రి ఆదేశించారు. పూర్వ వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి మొత్తం 3,199 మంది సిబ్బందిని విధుల్లోకి తీసుకున్నామని అధికారులు తెలిపారు. ఇందులో 72 మంది స్పెషలిస్టులు, 42 మంది లేడీ డాక్టర్లతో కలిపి 544 మంది వైద్యులు విధుల్లో ఉంటారు. వీరికి తోడుగా 2,150 మంది పారామెడికల్ సిబ్బంది (నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు) షిఫ్టుల వారీగా 24 గంటల పాటు సేవలు అందించనున్నారు. అత్యవసర సేవలకు 35 అంబులెన్సులు గుండెపోటు, ప్రమాదాల వంటి అత్యవసర సమయాల్లో గోల్డెన్ అవర్లో చికిత్స అందించేలా 35 అంబులెన్సులను సిద్ధం చేశామని ధికారులు తెలిపారు. మెరుగైన వైద్యం అవసరమైతే పేషెంట్లను ములుగు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు, వరంగల్ ఎంజీఎంలకు తరలించాలని మంత్రి సూచించారు. ఈ రెండు హాస్పిటళ్లలో నెల రోజుల పాటు డాక్టర్లు, సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. మందుల కొరత రాకూడదు చిన్నపిల్లల మందుల దగ్గరి నుంచి పాముకాటు విరుగుడు ఇంజెక్షన్ల వరకు 248 రకాల మందులు, సర్జికల్ సామాగ్రిని ద్వారా ముందస్తుగానే సిద్ధం చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే జనవరి 25వ తేదీ నుంచి అన్ని వైద్య శిబిరాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా ప్రణాళిక రూపొందించామన్నారు. ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, క్షత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. తక్షణమే మేడారం వెళ్లి క్షత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్అబశ్రీశ్రీ నాయక్‌ను మంత్రి ఆదేశించారు.

# క్రీడల్లో మెరుస్తున్న మల్లారెడ్డిపేట బిడ్డ.

- సమీరా ను అభినందిస్తున్న గ్రామస్తులు

మేకార్తి దినపత్రిక జనవరి 10 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన పల్లె సమీరా క్రీడల్లో విశేష ప్రతిభ చూపుతూ గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకొస్తున్నాది. చిన్ననాటి నుంచే క్రీడలపై ఆసక్తి కలిగి నిరంతర సాధన, కష్టపడి చేసిన శ్రమ ఫలితంగా ఇటీవల నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చాస్తుంది. పాఠశాల స్థాయిలో ప్రారంభమైన ఆమె క్రీడా ప్రయాణం రాష్ట్ర స్థాయికి విస్తరించింది. ప్రత్యర్థులను దీటుగా ఎదుర్కొంటూ , క్రమశిక్షణతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటున్నాడు. పరిమిత వనరుల మధ్య కూడా వెనకడుగు వేయకుండా సాధన కొనసాగించడం యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన పల్లె అమృత బాల రాజు ల దంపతుల కూతురు సమీరా చిన్నప్పటినుండి క్రీడల్లో ప్రతిభ కనబరుస్తుండేది. పదవ తరగతి చిన్న సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో, ఇంటర్మీడియట్ దుబ్బాక మండలంలోని రామక్కపేట సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. ప్రస్తుతం తెలంగాణ ఆర్మ్ ఫోర్స్ ప్రిపరేటరీ డిగ్రీ కాలేజ్ భువనగిరిలో లో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. గత గత డిసెంబర్ నెలలో హైదరాబాదులోని గచ్చిబౌలిలో నిర్వహించిన 5 కిలోమీటర్ స్టేట్ లెవెల్ రన్నింగ్ ఛాంపియన్షిప్ లో పాల్గొని బంగారు పతకం సాధించింది. అంతకుముందు హైదరాబాదులోని సరూర్నగర్ స్టేడియంలో నిర్వహించిన రెండు కిలోమీటర్ల స్టేట్ లెవెల్ రన్నింగ్ ఛాంపియన్షిప్ లో పాల్గొని బంగారు పతకం సాధించింది. మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో నిర్వహించిన స్టేట్ లెవెల్ ఉమెన్స్ కబడ్డీ ఛాంపియన్షిప్ లో బంగారు పతకం, ఉమెన్స్ కబడ్డీ ఛాంపియన్షిప్ లో భద్రాద్రి కొత్తగూడెం టోర్నమెంట్ లో సిల్వర్ పతకం సాధించింది. ఈ సందర్భంగా గ్రామస్తులు సమీరాను అభినందిస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.




ప్రభుత్వం, క్రీడా సంఘాలు తగిన ప్రోత్సాహం అందిస్తే మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని అభిప్రాయపడ్డారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్

- పర్యావరణాన్ని కాపాడుదాం.
- భావితరాలకు బాటలు వేద్దాం.

మేకార్తి దినపత్రిక జనవరి 10 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

పుట్టిన రోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని మొక్క నాటిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ సతీమణి సుంకే దీవెన.
మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలోనీ వారి ఇంటి ఆవరణలో బిఆర్ఎస్ పార్టీ నాయకులుతో కలసి మొక్క నాటిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ సతీమణి సుంకే దీవెన ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ మొదలు పెట్టిన హరిత హారంతో మొక్కలు నాటి తెలంగాణ అంతటా పచ్చని వాతావరణాన్ని తీసుకువచ్చారు. దానికి కొనసాగింపుగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన సంస్థ ద్వారా మన రాష్ట్రంలోనే కాకుండా దేశ విదేశాల్లో కూడా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో పాల్గొని మొక్కలు నాటారు ఇప్పటి మొక్కలు రేపటి భావితరాలకు



ఉపయోగపడేలా కాలుష్యంలేనీ ఆక్సిజన్ అందించే విధంగా వారు ముందుకు సాగుతున్నారు అందులో భాగంగా నా పుట్టిన రోజు పురస్కరించుకొని నా బాధ్యతగా వారి పిలుపు మేరకు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నేతలతో మొక్క నాటడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సుంకే దీక్షత్, బిఆర్ఎస్ పార్టీ బోయినిపల్లి మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, నాయకులు అక్కనపల్లి కర్ణాకర్, మామిడి అఖిల్, పూర్ణ చందు, కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# కాకతీయలో ఘనంగా సంక్రాంతి సంబరాలు-ముగ్గుల పోటీలు

తాళ్ల రవీందర్ రెడ్డి మేకర్తి దినపత్రిక జిల్లా బ్యూరో ఇంచార్జి

సిద్దిపేట జిల్లా సిద్దిపేట పట్టణం లోని కాకతీయ హైస్కూల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు కాకతీయ సంబరాలలో పాల్గొని, మహిళలు ముగ్గుల పోటీలలో, విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో భోగి మంటలు, పాలు పొంగించడం, 20 రకాల పిండి వంటలతో ఎగ్జిబిషన్ నిర్వహించడం, కైట్ ఫెస్టివల్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, హౌరా! అనిపించి అబ్బురపరిచారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిబిస్మాట్ స్టేట్ జనరల్ సెక్రటరీ జగ్గు మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ.. కాకతీయ టెక్నో హైస్కూల్ సంక్రాంతి సంబరాలౌఅంబరాన్ని అంటాయని, ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ముగ్గులు వేసి, వారి నైపుణ్యాన్ని వెలికి తీసుకోవడం, మన సంస్కృతి సంప్రదాయాన్ని తెలపడం అభినందనీయమన్నారు. అలాగే భోగి మంటలు, కైట్ ఫెస్టివల్, ముగ్గుల పోటీలను తిలకించి, ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ముగ్గుల పోటీలలో పాల్గొని నగదు బహుమతులు గెలుచుకున్న మహిళలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.




# కొమురవెల్లి లో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమం

మేకార్తి దినపత్రిక జనవరి 10 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



1026 సంవత్సరంలో భవ్య సోమనాథ్ ఆలయం పై మహమ్మద్ గజినీ మహమ్మద్ గోరి దుర్మార్గులు సుమారు 12 సార్లు దాడి చేసి కోట్ల విలువ చేసే సొమ్ము దోచుకెళ్లినప్పటికీ 1000 సంవత్సరాల క్రితం ఆక్రమణలు హైందవ ధర్మంపై జరిగిన లెక్కలేనన్ని అఘాయిత్యాలు మారణ హోమాలను తట్టుకొని 1951 సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో పునర్నిర్మాణం చేసుకుని 75 సంవత్సరాల వైభవాన్ని "సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ రోజుగా జరుపుకోవాలని మండల కేంద్రంలోని పలు పురాతన శైవ క్షత్రాలలో అర్చనలు అభిషేకాలు భారతీయ జనతా పార్టీ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు బుడిగె బాలమని ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు ఎక్కలదేవి శ్రీనివాస్, పుట్ట కనకయ్య బిజెపి సీనియర్ నాయకులు కొయ్యడ నవీన్ గౌడ్, పబ్బోజు రాజు చారి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వం

- చెరుకు శ్రీనివాస్ రెడ్డి.

మేకర్తి దినపత్రిక జనవరి 10 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి





దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు క్రీడలకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. తొగుట మండలం లింగాపూర్ గ్రామ సర్పంచ్ గాంధారి లతా నరేందర్ రెడ్డి గారు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను శ్రీనివాస్ రెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో 50కు పైగా జట్లు పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ అలవడుతుందని పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో మొదటి బహుమతిగా రూ. 20,000 లను ప్రకటించగా, రెండో బహుమతిగా రూ. 10,000 ప్రకటించారు. ప్రతి మ్యాచ్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ణ అవార్డు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# శివాలయంలో పూజలు చేసిన బిజెపి నాయకులు

- బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో

మేకార్తి దినపత్రిక జనవరి 10 గంభీరావుపేట మండల రిపోర్టర్



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మరియు జిల్లా అధ్యక్షుల పిలుపు మేరకు నేడు గంభీరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సోమనాథ్ స్వాభిమాన పర్వం 1026 జనవరిలో ఘజినీ మహమ్మద్ అమర్నాథ్ ఆలయం పై దాడి చేసి మందిరాన్ని కూల్చివేశాడు విశ్వాసం నాగరికతకు సంబంధించిన ఈ గొప్ప చిహ్నంపై అనగరిక దండయాత్ర జరిగి నేటికీ 1000 సంవత్సరాలు పూర్తి అవుతుంది. సోమనాథ్ మందిరంపై వెయ్యి సంవత్సరాల సహనాన్ని పునర్జీవనాన్ని నిరంతరం నిలబడడానికి గుర్తుగా మనం ఈ సంవత్సరాన్ని సోమనాథ్ స్వాభిమాన పర్వంగా జరుపుకుంటున్నామని 1000 సంవత్సరాలు ఆటుపోట్లు ఎదుర్కొన్నప్పటికిని ఈ ఆలయం ఇప్పటికీ సగర్వంగా వైభవో పేతంగా సోమనాథ్ వైభవాన్ని పునరుద్ధరించడానికి జరిగిన నిరంతర సమిష్టి ప్రయత్నాలకు ఇది చిహ్నం మందిర నిర్మాణం 75 వ వార్షికోత్సవం కూడా 2026 సంవత్సరంలోనే జరుగుతుంది 1951 మే 11 అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ సమక్షంలో సోమనాథ్ ఆలయాన్ని భక్తుల కోసం తెరిచారు. ఈ హృదయ విధారక గాయాన్ని స్మరించుకుంటూ సోమనాథ్ సమగ్రతకు నీరాజనం అర్పిస్తూ స్థానిక శివాలయంలో ఓంకార మంత్రాన్ని పఠించి అభిషేకాలు పూజలు అర్చనలు హారతులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మలేష్ యాదవ్ సీనియర్ నాయకులు పత్తి స్వామిరాజ్ కిషన్ రావు డాక్టర్ సత్యనారాయణ రమేష్ నర్సింలు శ్రీనివాస్ చారి పర్శ తిరుపతి దేవేందర్ యాదవ్ ఎల్లం దేవేందర్ నాయక్ స్వామి రాజు తిరుపతి రాజు నాయకులు పాల్గొన్నారు.

# సెలెస్టియల్ హై స్కూల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

మేకార్తి దినపత్రిక, జనవరి 10 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్‌లో ఉన్న సెలెస్టియల్ హై స్కూల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ బుర్ర రాధాకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొని తెలంగాణలోని వివిధ సంప్రదాయ వృత్తులను ప్రతిబింబించేలా గౌడ, పద్మశాలి, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, దర్జీ, మేర, గంగపుత్ర, ముదిరాజ్, మున్నూరు కాపు, మేదరి, ఎరుకల, కోయ, లంబాడి, శివపార్వతులు, శివసత్తులు, ఒగ్గు కళాకారులు, గోదాదేవి, హరిదాసు తదితర వేషధారణలతో అలరించారు. ఆయా వృత్తులకు సంబంధించిన పనులను ప్రత్యక్షంగా ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ బుర్ర రాధకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, సంక్రాంతి వంటి పండుగలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. విద్యార్థుల్లో పండుగల పట్ల, సంప్రదాయ వృత్తుల పట్ల అవగాహన పెంచాలనే ఉద్దేశంతో పాఠశాల ఆవరణలో గ్రామీణ వాతావరణాన్ని సృష్టించి భోగి మంటలు, బొమ్మల కొలువు, భోగి పళ్ళ కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. అలాగే కోడిపుంజులతో కోడిపందాలు, పతంగుల ఎగురవేత, రైతన్నల వేషధారణలో వరిలో నాట్లు వంటి కార్యక్రమాలు నిర్వహించి రైతుల కష్టాన్ని విద్యార్థులకు తెలియజేశామని చెప్పారు. రోజంతా పాఠశాల ఆవరణ మొత్తం పల్లె పండుగ వాతావరణంతో సందడిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ ఇందిర, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# డిపో లో ముగ్గుల పోటీ నిర్వహించారు

- నిజామాబాద్ జిల్లా బీసీ కామిటి ఆధ్వర్యంలో

మేకార్తి దినపత్రిక, జనవరి 10 నిజామాబాద్



ముగ్గుల. పోటీ. నిజామాబాద్ 1 డిపోలో నిర్వహించడం జరిగినది అందులో గెలుపొందిన వారికి మొదటి బహుమతి, ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతి, ఇవ్వడం జరిగింది,మరియు అందులో పాల్గొన్న మిగత మహిళమనులకి కూడా కన్సోలేషన్ బహుమతి ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమం విజయవంతం చేసిన అన్ని డిపో లో మహిళలకు మరియు డిపో సీఐ మేడం డ ఎంఎఫ్ మేడం గారికి ప్రత్యేక ధన్యవాదాలు,మరియు జిల్లా బీసీ మహిళా నాయకులు పాల్గొన్నారు,

# రాజన్న నిత్య అన్నదాన సత్రాన్ని పరిశీలించిన ఆలయ ఈవో

మేకార్తి దినపత్రిక, జనవరి 10 వేములవాడ ప్రతినిధి



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం స్వామివారి నిత్య అన్నదాన సత్రాన్ని ఆలయ కార్యనిర్వాహణాధికారి (ఈవో) రమాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నదాన సత్రానికి వచ్చే భక్తులకు అందిస్తున్న భోజనం నాణ్యత, రుచి, పరిశుభ్రతపై భక్తులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని సిబ్బందికి సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు పూజిత, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, కూరగాయల శ్రీనివాస్‌తో పాటు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# దుకాణం పై పోలీసులు దాడి.

మేకార్తి దినపత్రిక జనవరి 10 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సంక్రాంతి పండుగ వేళ ప్రభుత్వం నిషేధించిన ప్రమాదకరమైన చైనీస్ మాంజాను విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక దుకాణంపై పోలీసులు దాడి నిర్వహించారు.
లి తనిఖీల్లో భాగంగా సుమారు 35 చైనీస్ మాంజా రోల్స్ (గల్లాలు) పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లి ఈ అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న సిద్దిపేట పట్టణానికి చెందిన ముగ్గురు వ్యక్తులు (ముద్దాయిలను) 1) ఆగమాలు రాజేష్ ఏ చింటూ , 2) మహేశ్వరం నాగరాజు, 3) సుతారీ శేఖర్ పై వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. 1,2 ఈరోజు అరెస్ట్ చేయడం జరిగినది, 3 సుతారీ శేఖర్ పరారీలో ఉన్నారని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు తెలిపారు. పక్షలకు, జంతువులకు మరియు వాహనదారుల ప్రాణాలకు ముప్పు కలిగించే చైనీస్ మాంజాను విక్రయించినా లేదా వాడినా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. లి ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, పర్యావరణానికి మరియు ప్రాణాలకు హాని కలిగించని సాధారణ దారాన్ని మాత్రమే వాడాలని సిద్దిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు కోరారు.

# చైనా మాంజా వినియోగం నిషిద్ధం

- వాడినా, అమ్మినా కఠిన చర్యలు తప్పవు
- పోలీస్ కమిషనర్ ఎస్ రష్మీ పెరుమాళ్.., ఐపిఎస్

మేకార్తి దినపత్రిక జనవరి 10 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



ప్రజల ప్రాణ రక్షణను దృష్టిలో ఉంచుకుని, ప్రమాదాలకు కారణమవుతున్న చైనా మాంజా (నైలాన్ దారాలు) వినియోగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించిందని పోలీస్ కమిషనర్ ఎస్ రష్మీ పెరుమాళ్.., ఐపిఎస్ తెలియజేశారు. చైనా మాంజా కారణంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, పక్షులు తీవ్రంగా గాయపడటంతో పాటు ప్రాణ నష్టం సంభవించిన ఘటనలు చోటుచేసుకున్నాయని సిపి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిపి ఆదేశాల మేరకు జిల్లాలో చైనా మాంజా నిల్వలపై దాడులు నిర్వర్తిస్తున్నము అని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి చైనా మాంజాను వాడినా లేదా అమ్మినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి, తమ పిల్లలను చైనా మాంజా వినియోగానికి దూరంగా ఉండేలా ఉంచాలని సూచించారు. నిబంధనలు పాటిస్తూ, చైనా మాంజా వల్ల కలిగే ప్రమాదాల నుండి ప్రాణ భద్రతకు సహకరించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా నిషేధిత చైనా మాంజా వినియోగించినట్లు సమాచారం ఉన్నట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.

# అంబర్‌పేట్ ఎస్ఐ భానుప్రకాష్ రెడ్డి అరెస్ట్

మేకార్తి దినపత్రిక జనవరి 10 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




బెట్టింగ్ యాప్ అప్పులు తీర్చేందుకు రికవరీ సొమ్ము కాజేసి తాకట్టు పెట్టిన కేసులో అరెస్టు చేసిన పోలీసులు అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ, బెట్టింగ్ యాప్‌లకు బానిసగా మారి రికవరీ చేసిన బంగారాన్ని తాకట్టు పెట్టిన భానుప్రకాష్ రెడ్డి. గత ఏడాది నవంబర్ నెలలో వెలుగులోకి వచ్చిన ఈ ఘటనపై విచారణ జరిపిన ఉన్నతాధికారులు విచారణలో నేరాన్ని అంగీకరించి, తన సర్వీస్ రివాల్వర్ ట్రైన్‌లో ప్రయాణిస్తుండగా పోయిందని తెలిపిన భానుప్రకాష్ సర్వీస్ రివాల్వర్ పోయిందని చెప్పడంతో, మరింత లోతుగా విచారణ చేపడుతున్న అధికారులు. గతంలో తనకు ఏపీలో గ్రూప్--2 ఉద్యోగం వచ్చిందని, అక్కడికి బదిలీ చేయాలని విజ్ఞప్తి చేస్తూ దరఖాస్తు చేసిన భానుప్రకాష్ రెడ్డి. ఈ కేసులో సేకరించిన ఆధారాల మేరకు భానుప్రకాష్ రెడ్డిని అరెస్టు చేసి, చంచల్‌గూడ జైలుకు తరలించిన ఉన్నతాధికారులు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా జరభద్రం!

- గ్రామాల్లో పట్టణాల్లో అనుమానితుల కదలికలపై సమాచారం అందించాలి.
- కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో స్వీయారక్షణార్థం సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలి.

మేకార్తి దినపత్రిక, జనవరి 10 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

సంక్రాంతి పండుగ సందర్భంగా చాలా మంది సొంత ప్రాంతాలకు,బంధువుల ఇండ్లకి,విహార యాత్రలకు ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనికి అనుగుణంగా జిల్లా ప్రజలు సైతం పోలీస్ వారి సలహాలు, సూచనలు పాటిస్తూ సహకరించాలని కోరారు. ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోండి. లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు తమతో పాటే తీసుకెళ్లాలి. సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోండం మంచిది. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో లేదా మీ గ్రామ పోలీస్ అధికారికిసమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం. మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా నియమించుకోవాలి. సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకోవచ్చు. సెక్యూరిటీ సర్వేలెన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టిన వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది. మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి. ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుందని ఎస్పీ గారు తెలిపారు..




# శ్రీవాణి స్కూల్‌లో ఘనంగా మకర సంక్రాంతి వేడుకలు - విజేతలకు నగదు బహుమతులు

మేకర్తి దినపత్రిక సిద్దిపేట బ్యూరో ఇంచార్జి



సిద్దిపేట భారత్ నగర్ లోని శ్రీవాణి స్కూల్‌లో మకర సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. భారతదేశంలో ముఖ్యంగా తెలుగు ప్రజల జీవితంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఈ పండుగను విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఆనందంగా జరుపుకున్నారు. ప్రకృతి పట్ల కృతజ్ఞతను తెలియజేసే పండుగగా సంక్రాంతిని ప్రత్యేకంగా వివరించారు. ఈ సందర్భంగా సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించే రోజైన మకర సంక్రాంతి ప్రాముఖ్యత, రైతుల కష్టానికి ఫలితంగా పంటలు పండే ఈ కాలం విశిష్టతను విద్యార్థులకు వివరించారు. సంక్రాంతి రైతుల పండుగగా, వ్యవసాయ పండుగగా ఎలా ప్రసిద్ధి చెందిందో తెలియజేశారు. పండుగలో భాగంగా మహిళకు ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన మహిళలకు నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి 5000,ఆర్. నవ్య, రెండవ బహుమతి 3000,ఆర్. యామిని మూడవ బహుమతి ఎన్ .సుజాత 1000 గెలుపొందారు. వారికి పాఠశాల డైరెక్టర్ సి. హెచ్ సత్యం అందచేసి అనంతరం ఆయన మాట్లాడుతూ రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలు, సంప్రదాయ అలంకరణలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడమే తమ పాఠశాల లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయురాలు, తదితరు పాల్గొన్నారు.

# ఆక్స్ఫర్డ్ ప్రైవేట్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

మేకార్తి దినపత్రిక జనవరి 10 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ ప్రైవేట్ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లక్కిరెడ్డి సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలోసంక్రాంతి పండుగ ప్రాముఖ్యతనుతెలియజేసే విధంగా విద్యార్థినిలకు రంగవల్లి పోటీలు విద్యార్థులకు హరిదాసుల వేషధారణ గంగిరెద్దుల ఆడించటం గొబ్బెమ్మలతో సంక్రాంతి ప్రత్యేకతను రంగవల్లి పోటీలు నిర్వహించి పోటీలలో గెపొందిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు



# మా జిల్లా రద్దుకు పూనుకుంటే ఊరుకోము

– జిల్లాను రద్దుకు పూనుకుంటే ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటుంది.

– అనేక పోరాటాల ఫలితమే సిద్ధిపేట జిల్లా సాకారం

– రాజకీయ ప్రాబల్యం కోసం ప్రజల మనోభావాలతో ఆటలాడుకోవద్దు

మేకార్తి దినపత్రిక జనవరి10 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్

సిద్ధిపేట జిల్లా ఫోరం ప్రతినిధుల హెచ్చరిక సిద్దిపేట జిల్లా సాధన నాలుగున్నర దశబ్దాల ప్రజల ఆకాంక్ష తద్వారా ప్రజా పోరాటల ఫలితంగా సిద్ధిపేట జిల్లా సాకారం ఆయిందని ఎవరి దయా దక్షణ్యాల మీద కాదని సిద్దిపేట జిల్లా ఫోరం అధ్యక్షులు వంగ రాం చంద్రరెడ్డి, సమన్వయ కర్త తుమ్మనపల్లి శ్రీనివాసు లు స్పష్టం చేశారు. సిద్ధిపేట జిల్లా కేంద్రం ఏర్పాటు లక్ష్యంగా ఆవిర్భవించిన సిద్ధిపేట జిల్లా ఫోరం 2012 నుండి పలు కార్యక్రమాలు చేపట్టి ఉద్యమాన్ని బలోపేతం చేసిన చరిత్ర ఫోరం దని వారు అన్నారు. ఈరోజు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా సాధనలో జిల్లా వారీగా సదస్సులు, సమావేశలు, పాదయాత్రలు, వినూత్నంగా ఛలో పోస్టాఫీసు కార్యక్రమం, వందలాది ప్రజా సంఘాలు- ప్రతినిధులు ఫాక్స్ ద్వారా వినతులు పంపించడం, రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులకు పోస్ట్ కార్డుల ద్వారా విన్నపాలు అంతే కాకుండా వందలాది మంది ఫోరం కార్యకర్తలు ర్యాలీగా రాష్ట్ర రాజధాని నగరం హైద్రాబాద్ లో అప్పటి గౌ.ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని స్వయంగా కలిసి సిద్దిపేట కేంద్రంగా జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను వివరించి వినతి పత్రం అందజేయగా ఎప్పుడు రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేయవలసి వస్తే మొదటి ప్రాధాన్యతగా సిద్దిపేటను జిల్లాగా ఏర్పాటు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడుతున్న సమయంలో సిద్ధిపేట పట్టణానికి విచ్చేసిన శ్రీకృష్ణ కమిటీకి త్వరలో సాకారమయ్యే తెలంగాణ రాష్టంలో పలు నూతన జిల్లాల ఏర్పాటు ఆవశ్యకతపై సవివరంగా ఒక నివేదికను అందజేశారు.

రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లాల పునర్విభజనపై చేసిన విధాన పరమైన ప్రకటన ఆ తర్వాత వివిధ దిన పత్రికల్లో వచ్చిన వార్తలు పలు అనుమానాలకు దారితీస్తున్నాయని వారు అన్నారు. రాష్ట్రంలో పెద్ద జిల్లాల్లో పదకొండవ స్థానం సిద్ధిపేట జిల్లాది అని, రాష్ట్రంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాలలో పన్నెండవ స్థానం సిద్దిపేటది అని అంతే కాకుండా సాహిత్య, సాంస్కృతక, విద్య, వైద్య, వాణిజ్య, వ్యాపార కేంద్రంగా విశేష ప్రాముఖ్యతలను సంతరంచుకున్న సిద్దిపేట జిల్లా కేంద్రంగా భవిష్యతతులోనూ కొనసాగుతుందని మార్చడం ఎవరి తరం కాదని రాజకీయ ప్రాబల్యం కోసం ప్రజల మనోభావాలతో ఆటలాడుకోవద్దని ఫోరం ప్రతినిధులు హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో కార్యదర్శి కాజీపేట సత్యనారాయణ,గుండ్ల జనార్ధన్, బత్తుల నారాయణ, కళా సాధాశివ తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ మండలం ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షనిగా తాళ్ల విజయ్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

మేకార్తి దినపత్రిక జనవరి 10 ముస్తాబాద్



ముస్తాబాద్ మండలంలోని వివిధ గ్రామాల ఉప సర్పంచ్‌లు పత్రిక సమావేశం ఏర్పాటు చేసి, ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ తాళ్ల విజయ్ రెడ్డి ని ముస్తాబాద్ మండలం ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షనిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా తాళ్ల విజయ్ రెడ్డి మాట్లాడుతూ, మండలంలోని ఉప సర్పంచ్‌లకు సంబంధించి ఏ సమస్య ఎదురైనా ముందుండి పరిష్కరించేందుకు కృషి చేస్తానని, అందరి సహకారంతో ఫోరాన్ని బలోపేతం చేస్తానని తెలిపారు.అదేవిధంగా ఫోరం ప్రధాన కార్యదర్శిగా కోల కృష్ణ గౌడ్ ని, ఉపాధ్యక్షులుగా పల్లె ఆనంద్, మార్కంటి వినోద్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను కూడా నియమించారు.ఈ సమావేశంలో మండలంలోని ఉప సర్పంచ్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సోమనాథ్ స్వాభిమాన పర్వం-2026 : ముస్తాబాద్‌లో ఘనంగా ప్రత్యేక పూజలు


మేకార్తి దినపత్రిక, జనవరి 10 ముస్తాబాద్



భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో, మండల అధ్యక్షులు సొల్ల క్రాంతికుమార్ అధ్యక్షతన రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సోమనాథ్ స్వాభిమాన పర్వం--2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.1026 సంవత్సరంలో గజినీ మహమ్మద్ గుజరాత్ రాష్ట్రంలోని సౌరాష్ట్ర తీర ప్రాంతంలో ఉన్న ప్రసిద్ధ సోమనాథ్ మహాదేవాలయంపై దాడి చేసి ఆలయాన్ని కూల్చివేశాడు. ఈ అనాగరిక దండయాత్ర ద్వారా భారతీయ సంస్కృతి, విశ్వాసం, నాగరికతలకు తీవ్రమైన గాయం కలిగింది. ఆ ఘటనకు 2026 సంవత్సరానికి వెయ్యి సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, వెయ్యి సంవత్సరాలుగా సహనానికి, పునరుజ్జీవనానికి ప్రతీకగా నిలిచిన సోమనాథ్ మందిర గౌరవాన్ని చాటేందుకు ఈ రోజును సోమనాథ్ స్వాభిమాన పర్వంగా నిర్వహించారు.అలాగే 1026లో జరిగిన దండయాత్ర మూడు రోజుల పాటు (జనవరి 8, 9, 10) కొనసాగిన నేపథ్యంలో, ఆ హృదయ విదారక ఘటనను స్మరించుకుంటూ సోమనాథ్ సమగ్రతకు నిరాజనం అర్పిస్తూ ముస్తాబాద్ పట్టణంలోని శివకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు, హారతులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,మెంగని మహేందర్,పోతుగల్ ఉపసర్పంచ్ కోల కృష్ణ,వార్డు సభ్యులు సంజీవ్, వేణు, చికోటి మహేష్, చిట్టినేని శ్రీనివాస్ రావు, వరి వెంకటేష్,పప్పుల శ్రీకాంత్, మీస స్వామి, ఒరగంటి సత్యం, రంజాన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ కు సన్మానం

మేకార్తి దినపత్రిక జనవరి 10 గంభీరావుపేట మండల రిపోర్టర్



తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్ ను గంభీరావుపేట మండల అసోసియేషన్ అధ్యక్షులు చింత వెంకటేశం ఆధ్వర్యంలో సభ్యులు శనివారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా శ్రీనివాసును కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈరవేణి సంజీవ్ కోశాధికారి కోటగిరి రాజేష్ సభ్యులు పందిరి శ్రీనివాస్ సత్యనారాయణ మారుతి బాలకిషన్ నరేందర్ పరుశరాములు భాస్కర్ మల్లేశం జగదీశ్వర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## చేర్యాల - 11 వ అంగన్వాడి టీచర్ కృష్ణవేణి కి అప్రిసియేషన్ మెమెంటో

మేకార్తి దినపత్రిక జనవరి 10
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



రిలయన్స్ ఫౌండేషన్ క్రై ఆర్గనైజేషన్ డిపార్ట్మెంట్ అడాప్ట్ చేసుకున్న ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ సిద్దిపేట జిల్లాలోని చేర్యాల ప్రాజెక్టులో గల చేర్యాల-11 వ అంగన్వాడీ కేంద్రంలోనీ టీచర్ జనవరి 8వ తేదీ న సిద్దిపేట విపంచి ఆడిటోరియంలో జరిగిన అంగన్వాడీ టీచర్స్ సెమినార్ లో అప్రిసియేషన్ సర్టిఫికెట్ రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ చేర్యాల సిడిపిఓ రమాదేవి చేతుల మీదుగా తాటిపాముల కృష్ణవేణి సర్టిఫికెట్ అందుకోవడం జరిగింది. గత డిసెంబర్ లో రిలయన్స్ ఫౌండేషన్ వారు జిల్లాలో ఉన్న అంగన్వాడీ టీచర్స్ ను అందర్నీ స్టోరీ రాయమని అనగా కృష్ణవేణి అంగన్వాడి కమ్యూనిటీ భాగస్వామ్యం అందులో ఉన్న సమస్యలు పరిష్కారాలు దానిలో వచ్చిన ఫలితాలు అనే టాపిక్ పైన వ్యాసం రాయడం జరిగింది. ఈ టాపిక్ లో ఇదివరకు ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో పేరెంట్స్ ఎలా సహకరించేది ఇప్పుడు ఎలా మార్పు చెందింది అని మరియు తన అంగన్వాడీ కేంద్రానికి మదర్స్ పేరెంట్స్ కమ్యూనిటీ యూత్ లీడర్స్ ఇంకా కొందరు కమ్యూనిటీ మెంబర్స్ ఏ విధంగా అంగన్వాడీ కేంద్రాన్ని బలోపేతం చేస్తున్నారు అనేది ఆమె రాయడమైనది. గత సంవత్సరం న్నర నుంచి రిలయన్స్ వారు వచ్చి ప్రీ స్కూల్ పిల్లలను ఎలా డెవలప్మెంట్ చేశారు అనేది కూడా రాయడమైనది. ఈ స్టోరీలో తనను సెలెక్ట్ చేసి జిల్లాలో జరిగిన సెమినార్ కు పిలవడం ద్వారా ఈ టాపిక్ పైన స్పీచ్ కూడా ఇవ్వడం జరిగింది. జిల్లాలో పేపర్ ప్రెజెంటేషన్ కు తొమ్మిది అంగన్వాడీ టీచర్లను, పోస్టర్ ప్రెజెంటేషన్ కు ముగ్గురు అంగన్వాడీ టీచర్లను సెలెక్ట్ చేసిన వారిలో తన పేరు ఉండి తనకు మెమెంటో ఇచ్చినందుకు ఐసిడిఎస్ మరియు రిలయన్స్ ఫౌండేషన్ డిపార్టుమెంటుకు కృష్ణవేణి హృదయపూర్వక కృతజ్ఞతా ధన్యవాదములు తెలిపారు.

## మహాత్మా గాంధీ పేరు తీసివేస్తే ఊరుకోము

మేకార్తి దినపత్రిక జనవరి10 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్




సిద్దిపేట జిల్లా సిద్దిపేట మండలం సిద్దిపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి ప్రెసిడెంట్ అంక్ష రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ పేరును తొలగించి విబిజీ రాంజీ అనే పథకాన్ని పెట్టడం ద్వారా గ్రామీణ పేద ప్రజలు చాలామంది ఉపాధి కోల్పోతారని మరియు దీనిలో చాలా లోసుగులు ఉన్నాయని ఈ పథకం ద్వారా మన రాష్ట్రాన్ని మరింత అప్పుల్లో నెట్టివేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచన మరియు 150 రోజులూ ఉపాధి పనిని 120 రోజుల కు కుదించి దీనిలో 75 రోజులు సెంట్రల్ 45 రోజులు స్టేట్ ఉపాధి హామీ పథకం కింద డబ్బులు చెల్లించవలసి వస్తుంది అని అన్నారు దీనిని కూడా మేము భరిస్తామని మా డిప్యూటీ సియం బట్టి గారు చెప్పారు కానీ వేరే రాష్ట్రాల్లో వారు ఇలా చెల్లించకపోతే ఈ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తుందని చెప్పారు ఈ ఉపాధి హామీ పథకంలో పని చేసే ఉద్యోగులకు మాయమాటలు చెప్పి ఆరు శాతం ఇచ్చే డబ్బులను 9 శాతం చేస్తామని చెప్పి దీనిలో ఐదు శాతం కేంద్ర ప్రభుత్వం నాలుగు శాతం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసి వస్తుందని చెప్పారు అయినా కూడా మా ప్రభుత్వం దీనిని భరిస్తామని అన్నారు మరియు దీనిలో 4 శాతం చేసే రోజులను 1.35 శాతం కు తగ్గించి మరియు దీనిని ఆన్లైన్ చేసి వారికిచ్చే పైసలను త్వరగా కాకుండా ఆరు నెలల పైగా సమయం పట్టే విధంగా ఇస్తారని దీని ద్వారా పనిచేసే గ్రామీణ ప్రజలు చాలా నష్టపోతారని వారు అలా నష్టపోకుండా ఉండడానికి మేమందరం కలిసి ఇలాంటి విషయాలను గ్రామాల్లోకి వెళ్లి గ్రామ సభలు పెట్టి వారికి తెలియజేస్తామని వారి యొక్క సూచనలను తీసుకుంటామని తెలియజేశారు మరియు కేంద్ర ప్రభుత్వానికి తెలిసేలా మేమందరం కలిసి ఒక టోల్ ఫ్రీ నెంబర్ 98736010606 ఈ నెంబర్కు ప్రతి ఒక ఉపాధి కార్మికులందరూ వారి ఫోన్ల ద్వారా మిస్ కాల్ ఇచ్చి వారి యొక్క మద్దతును తెలపాలని జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అలాగే ఉంచాలని కేంద్ర ప్రభుత్వానికి తెలిసేలా మనమందరం కలిసికట్టుగా పని చేయాలని చెప్పారు ఈ కార్యక్రమంలో సూర్య వర్మ మార్క సతీష్ అన్నం గారి చంద్రశేఖర్ దరిపల్లి చంద్రం శివప్ప మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ప్రభుత్వ వసతి గృహాలలో ఉండే పేద విద్యార్థులకు సేవ చేయాలని మంచి ఉద్దేశంతో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు టి. అఖిలేష్ రెడ్డి

మేకార్తి దినపత్రిక జనవరి 10



ప్రత్యేక చొరవ చూపి జిల్లా పారిశ్రామిక కేంద్రం జనరల్ మేనేజర్ తీర్చు నాయక్ ఆధ్వర్యంలో ఉలెన్ బ్లాంకెట్ పంపిణీ కార్యక్రమం సమీకృత బాలుర వసతి గృహం సంగారెడ్డి నందు శుక్రవారం నిర్వహించారు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయి శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షంచారు . పేద విద్యార్థులకు ఈ విధంగా సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నా అన్నారు. ఈ ఉలెన్ బ్లాంకెట్లను సత్య దివిస్ ఫార్మ సూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ గడ్డపోతారం జనరల్ మేనేజర్ ఏ నాగేశ్వరరావు సహకారంతో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం నందు సహాయ సాంఘిక సంక్షమ అధికారి బి శంకర్ వసతి గృహ సంక్షమ అధికారులు, మరియు సిబ్బంది పాల్గొన్నారు

## ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేతలకు బహుమతులు అందజేత

మేకార్తి దినపత్రిక జనవరి 10




మండల కేంద్రంలో ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ గత కొద్దిరోజులుగా నిర్వహించడం జరిగింది ఫైనల్ మ్యాచ్లో జరా సంఘం వర్సెస్ దిగ్వాల్ క్రికెట్ జట్లు పాల్గొనడం జరిగింది. మన రన్నర్ గా జరా సంఘం విజేతగా నిలవడం తో సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాటిల్ ఆలయ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్ మరియు యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి అధ్యక్షులు నరేష్ గౌడ్ మాజీ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్ బొప్పాన్ పల్లి సర్పంచ్ అమృత్ కొల్లూరు సర్పంచ్ శివరాజ్ మాజీ సర్పంచులు కాంగ్రెస్ నాయకులు యువ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## అభివృద్ధి లో దూసుకోపోతున్న కొల్లూర్

– యువ సర్పంచ్ చింతల్ గట్టు శివరాజ్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు

– సంతోషం వ్యక్తం చేస్తున్నా గ్రామ ప్రజలు

మేకార్తి దినపత్రిక జనవరి 10




కొల్లూరు లో ప్రధాన ధారి గుండా పెరుకుపోయిన చెట్లు పొదలను (జీజదీ) జెసిబి తో తొలగించి నూతనంగా పనులు ప్రారంబించిన కొల్లూరు గ్రామ పెద్దలు మరియు కొల్లూరు గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు ...కార్యక్రమంలో ఈ కార్యక్రమములో గ్రామ పెద్దలు ప్రహ్లాద్ పాటిల్,మంగళి మొగులయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డప్పూరు సంగమేష్, గ్రామ సర్పంచ్ చింతలగట్టు శివరాజ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు చింతలగట్టు ప్రకాష్, మాజీ వార్డు సభ్యులు ఎం విష్ణు, రేషన్ డీలర్ పాండు,వీరన్న పాటిల్,రహీమ్,శ్వరయ్య,ప్రెస్ రిపోర్టర్ చింతలగట్టు నర్సింలు,బసయ్య, కాశీ,శ్రీనివాస్ పాటిల్,మల్లేష్ ,దేవదాస్, అనిల్ తధీతరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం మరియు ఎన్ఎస్ఎస్ మహిళ చలన శీలతలో భాగంగా అవగాహనా కార్యక్రమం

– ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ

మేకార్తి దినపత్రిక జనవరి 10




నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జోగిపేట యందు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. పి. రమేష్ సార్ గారి అధ్యక్షతన, మహిళా సాధికారత విభాగం మరియు చీూా ఆధ్వర్యంలో లి మహిళల భద్రత చలన శీలతలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. మరియు సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు లి(రంగవల్లి) ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రంగురంగుల రంగవల్లులను వేసిన విద్యార్థినీలను అభినందిస్తూ, మహిళలను ఉద్దేశించి మహిళలు ఎటువంటి భయం, ఆందోళనలు లేకుండా సమాజంలో స్వేచ్ఛగా జీవించాలని తద్వారా వారు దేశ నిర్మాణంలో సమాన భాగస్వాములు అవుతారని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిత విభాగం కోఆర్డినేటర్ కె.శ్రీ ప్రియ మేడం మరియు సభ్యులు,గ్రంథలయ విభాగం అధ్యాపకురాలు ఎం.సంధ్యా మేడం గారు , అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్. సిహెచ్. శ్రీకాంత్ సార్ వాణిజ్య విభాగ అధ్యాపకులు డాక్టర్ .జి. పందరి సార్ వృక్షశాస్త్ర విభాగం అధ్యాపకురాలు ఆర్ .స్వర్ణలత మేడం ఇతర అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం విద్యార్థినీ విద్యార్థులు అందరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# ఎన్టీవీపై తెలంగాణ ఐఏఎస్‌ల సంఘం ఆగ్రహం

**మహిళా ఐఏఎస్ ప్రతిష్టకు భంగం: బహిరంగ క్షమాపణ కోరిన ఐఏఎస్ అసోసియేషన్**



మేకార్తి దినపత్రిక, జనవరి 10 ప్రతినిధి

రాజకీయ కుట్రల్లో భాగంగా మహిళా ఐఏఎస్ అధికారులపై తీవ్ర ఆరోపణలు చేస్తూ ప్రసారం చేసిన ఎన్టీవీ కథనంపై తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నిరాధారమైన, అనైతిక కథనాలతో ఒక మహిళా ఐఏఎస్ అధికారి వ్యక్తిగత జీవితాన్ని కించపరిచారని ఆరోపిస్తూ ఎన్టీవీ యాజమాన్యం వెంటనే స్పందించాలని డిమాండ్ చేసింది.

తెలంగాణకు చెందిన ఓ మహిళా ఐఏఎస్ అధికారిణి, ఒక మంత్రితో వివాహేతర సంబంధం కొనసాగిస్తోందంటూ ఎన్టీవీ ప్రసారం చేసిన కథనం పూర్తిగా అవాస్తవమని ఐఏఎస్ సంఘం స్పష్టం చేసింది. ఆ కథనంలోని క్లిప్పింగ్స్‌ను బీఆర్ఎస్ సోషల్ మీడియా వేదికలపై విస్తృతంగా ప్రచారం చేయడంతో, సదరు అధికారిణి ఎవరో గుర్తించేలా పరిస్థితి ఏర్పడిందని పేర్కొంది. ఇది కేవలం వార్తా ప్రసారం కాదని, మహిళా అధికారి వ్యక్తిత్వంపై ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది.

రాజకీయ ప్రయోజనాల కోసం లేదా టీఆర్పీ రేటింగ్‌ల కోసం ఒక బాధ్యతాయుతమైన సివిల్ సర్వీస్ అధికారిణి గౌరవాన్ని దెబ్బతీయడం క్షమించరాని నేరమని సంఘం లేఖలో తీవ్రంగా ఖండించింది. సదరు అధికారికి మంత్రి ప్రత్యేకంగా పోస్టింగ్‌లు ఇప్పించారన్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని, పరిపాలనాపరమైన బదిలీలను రాజకీయ కోణంలో మలచే ప్రయత్నమని పేర్కొంది.మీడియాకు ఉన్న స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తూ అధికారుల వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీయడం నైతిక విలువలు లేని జర్నలిజానికి నిదర్శనమని ఐఏఎస్ సంఘం మండిపడింది. ఇలాంటి నిరాధార కథనాలు సివిల్ సర్వీస్ అధికారుల మనోధైర్యాన్ని దెబ్బతీయడమే కాకుండా, సమాజంలో వారి పట్ల ఉన్న గౌరవాన్ని కూడా తగ్గిస్తాయని ఆవేదన వ్యక్తం చేసింది. ఊహాగానాల ఆధారంగా కథనాలు ప్రసారం చేయడం వల్ల కుటుంబ వ్యవస్థలపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించింది. తక్షణమే ఆ తప్పుడు కథనాన్ని అన్ని ప్లాట్‌ఫారమ్‌ల నుంచి తొలగించాలని, ఎన్టీవీ అధినేత నరేంద్ర చౌదరి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఐఏఎస్ అధికారుల సంఘం డిమాండ్ చేసింది. ఒకవేళ దీనిపై స్పందించకపోతే న్యాయపరమైన చర్యలకు కూడా వెనుకాడబోమని స్పష్టంగా హెచ్చరించింది. ఈ వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సమాచార శాఖకు కూడా అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపింది.

# స్నేహితురాలి పిల్లలకిసహాయం

**- స్నేహమంటే ఇదే**



మేకార్తి దినపత్రిక జనవరి 10 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

తమతో కలిసి చదువుకున్నందుకు స్నేహితురాలి పిల్లలకు ఆర్థిక సాయం అందించి, నలుగురికి స్ఫూర్తిగా నిలిచారు. మండల కేంద్రమైన కొమురవెల్లి ఉన్నత పాఠశాల 2006బి07 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన స్నేహితులంతా కలిసి 40000 రూపాయలు ఆర్థిక సాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నరు. కొమరవెల్లి గ్రామానికి చెందిన సార్ల భాగ్య ఆకునూరు గ్రామానికి చెందిన కొయినేని మహేందర్ తో 16 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు జన్మించారు. పిల్లలు పుట్టిన రెండు మూడేళ్లకు తండ్రి అనారోగ్యంతో మృతి చెందాడు. 14 సంవత్సరాల పిల్లలను తల్లి సాకుతూ వచ్చింది. వారం రోజుల క్రితం తల్లి కూడా బ్లడ్ క్యాన్సర్ తో మృతి చెందింది. దీంతో పిల్లలిద్దరూ అనాధలుగా మారారు. తోటి క్లాస్మేట్ సార్ల భాగ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న స్నేహితులు స్పందించారు. ఎవరికి తోచినంతవారు సాయం చేయడంతో 40,000 జమ కావడంతో స్నేహితులంతా కలిసి ఆకునూరు గ్రామానికి వెళ్లి స్నేహితురాలు పిల్లలకు అందజేశారు.

# క్రీడల్లో మెరుస్తున్న మల్లారెడ్డిపేట బిడ్డ.

**- సమీరా ను అభినందిస్తున్న గ్రామస్తులు**

మేకార్తి దినపత్రిక జనవరి 10 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన పల్లె సమీరా క్రీడల్లో విశేష ప్రతిభ చూపుతూ గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకొస్తున్నాది. చిన్ననాటి నుంచే క్రీడలపై ఆసక్తి కలిగి నిరంతర సాధన, కష్టపడి చేసిన శ్రమ ఫలితంగా ఇటీవల నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చాస్తుంది.పాఠశాల స్థాయిలో ప్రారంభమైన ఆమె క్రీడా ప్రయాణం రాష్ట్ర స్థాయికి విస్తరించింది. ప్రత్యర్థులను దీటుగా ఎదుర్కొంటూ , క్రమశిక్షణతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటున్నాడు. పరిమిత వనరుల మధ్య కూడా వెనకడుగు వేయకుండా సాధన కొనసాగించడం యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన పల్లె అమృత బాల రాజు ల దంపతుల కూతురు సమీరా చిన్నప్పటినుండి క్రీడల్లో ప్రతిభ కనబరుస్తుండేది. పదవ తరగతి చిన్న బోనాల సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో, ఇంటర్మీడియట్ దుబ్బాక మండలంలోని రామక్కపేట సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. ప్రస్తుతం తెలంగాణ ఆర్మ్డ్ ఫోర్స్ ప్రిపరేటరీ డిగ్రీ కాలేజ్ భువనగిరిలో లో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. గత గత డిసెంబర్ నెలలో హైదరాబాదులోని గచ్చిబౌలిలో నిర్వహించిన 5 కిలోమీటర్ స్టేట్ లెవెల్ రన్నింగ్ ఛాంపియన్షిప్ లో పాల్గొని బంగారు పతకం సాధించింది. అంతకుముందు హైదరాబాదులోని సరూర్నగర్ స్టేడియంలో నిర్వహించిన రెండు కిలోమీటర్ల స్టేట్ లెవెల్ రన్నింగ్ ఛాంపియన్షిప్ లో పాల్గొని బంగారు పతకం సాధించింది. మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో నిర్వహించిన స్టేట్ లెవెల్ ఉమెన్స్ కబడ్డీ ఛాంపియన్షిప్ లో బంగారు పతకం,ఉమెన్స్ కబడ్డీ ఛాంపియన్షిప్ లో భద్రాద్రి కొత్తగూడెం టోర్నమెంట్ లో సిల్వర్ పతకం సాధించింది.

# సంక్రాంతి సెలవుల్లో ఇళ్ల భద్రతపై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి -- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,

మేకార్తి దినపత్రిక జనవరి 10




రాబోయే సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా జిల్లా ప్రజలు తమ స్వగ్రామాలకు, ఇతర పట్టణాలు మరియు దూర ప్రాంతాలకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో, ఇళ్లకు తాళం వేసి వెళ్లే సందర్భాల్లో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగలను దృష్టిలో ఉంచుకుని జిల్లా వ్యాప్తంగా నిరంతర పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ముఖ్యంగా నివాస ప్రాంతాలు, అపార్ట్‌మెంట్లు, గ్రామాలు, పట్టణాల్లో గస్తీ పెంచి, రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పండుగల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు చర్యలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.ప్రజలు ప్రయాణానికి వెళ్లే ముందు తమ ఇళ్లకు సురక్షతంగా తాళాలు వేసుకోవాలని, విలువైన వస్తువులు, నగదు, బంగారం ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్‌లలో భద్రపరచాలని సూచించారు. అలాగే పొరుగువారికి లేదా సమీప బంధువులకు సమాచారం ఇవ్వడం, అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌కు తెలియజేయడం ద్వారా అదనపు భద్రత పొందవచ్చని తెలిపారు. దొంగతనాలను నివారించడానికి పోలీస్ అధికారుల నియమ , నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఎస్పీ తెలిపారు అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 112 నంబర్లకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారంతోనే శాంతియుతంగా, సురక్షతంగా పండుగలను జరుపుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ఆ మహానీయుడు బాటలో మేమందరం

**- జోగిపేటలో మగ్దూమ్ మొహియుద్దీన్ ప్రెస్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం**
**- అన్ని యూనియన్లు మాకు సమానమే..**
**- ప్రజలకు ప్రభుత్వానికి నికార్సైన వార్తలు అందించడం మా లక్ష్యం..**
**- యూనియన్ లో ఉన్న సభ్యులు తీర్మానానికి కట్టుబడి ఉండాలి..**
**- తీర్మానాన్ని అతిక్రమిస్తే ..**
**- కమిటీ సభ్యుల నిర్ణయం మేరకు యూనియన్ నుండి తొలగింపక తప్పదు**
**- గౌరవ అధ్యక్షులు చాపల సత్యనారాయణ**
**- అధ్యక్షులు మెట్టు రమేష్**
**- సలహాదారులు కుసంగి మహేష్**



మేకార్తి దినపత్రిక జనవరి 10

జోగిపేట పట్టణంలో ఉర్దూ కవి, కమ్యూనిస్టు యోధుడు అందోలు గడ్డపై పుట్టిన మగ్దూమ్ మోహియుద్దీన్ పేరున కొంతమంది జర్నలిస్టులు కార్యాలయాన్ని ప్రారంభించుకున్నారు.సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో పనిచేస్తున్న జర్నలిస్టులు, గ్రామీణ ప్రాంత విలేకరులు కలిసి మగ్దూమ్ మోహియుద్దీన్ పేరున ప్రెస్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నారు. ఈ అసోసియేషన్ కార్యాలయాన్ని శు క్రవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి, మగ్దూమ్ మోహియుద్దీన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించిన అనంతరం కార్యాలయం ప్రారంభించుకున్నారు. సందర్భంగా గౌరవ అధ్యక్షులు చాపల సత్యనారాయణ మాట్లాడుతూ.. జోగిపేట పట్టణ కేంద్రంలో ఆందోల్ ముద్దుబిడ్డ,కమ్యూనిస్టు యోధుడు, ఉర్దూ కవి పేరిట మగ్దూమ్ మొహియుద్దీన్ ప్రెస్ అసోసియేషన్ ఆందోల్ నియోజకవర్గం యూనియన్ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం ఎంతో సంతోషదాయకం అన్నారు. ఆయన స్ఫూర్తి ఆయన అడుగుజాడలు మాకు ఆదర్శమని.. ఆయన బాటలోనే జర్నలిస్టు లకు పునాది బాటలు వేస్తాయన్నారు. అనంతరం అధ్యక్షులు మెట్టు రమేష్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల హక్కుల సాధనకై , కలం గళం మా ఆయుధమనే నినాదంతో మగ్గు మైనది మహానీయుడు మగ్దూమ్ మొహియుద్దిన్ పేరిట జోబిడ్డ పట్టణంలో అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా స్థానికంగా ఉన్న జనని సంఘాల యూనియన్లు పాత్రికేయులు అందరూ మాకు సమానమే అని అన్నారు. అటు ప్రజలకు ప్రభుత్వానికి నికార్సైన నిజమైన వార్తలను అందించడమే మా యొక్క లక్ష్యమని.. జర్నలిస్టుల హక్కుల సాధన పోరాటం ఉంటుందని దీనికి ప్రభుత్వం అధికారులు సహకారం ఉండాలని కోరారు. సలహాదారులు కుసంగి మహేష్ మాట్లాడుతూ.. ఈరోజు ఆందోలు ముద్దుబిడ్డ మహానీయుడు పేరిట జర్నలిస్టుల కార్యాలయం ఓపెన్ చేసుకోవడం శుభ పరిణామం అన్నారు. మన యూనియన్ లో ఉన్న నాయకులు అందరూ ఐకమత్యధికతో కుటుంబంలో కలిసి ప్రజలకు ప్రభుత్వానికి నిజమైన వార్తలను అందించాలని.. అంతేకానీ విభేదాలకు తావు లేకుండా చూడాలని అన్నారు. యూనియన్ లో ఉన్న ఎవరైనా తీర్మానం మరిచి అతిక్రమిస్తే యూనియన్ కమిటీ సభ్యుల నిర్ణయం మేరకు వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈరోజు కార్యాల ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్య అతిథులందరికీ పేరుపేరునా యూనియన్ కమిటీ అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు సలహాదారులు కమిటీ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్, సిపిఎం పార్టీల నాయకులు, గ్రామ ప్రముఖులతోపాటు పలు జర్నలిస్టు యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం.

**-రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత..!**
**- కోహిర్ సబ్ ఇన్స్పెక్టర్ నరేష్.**



మేకార్తి దినపత్రిక జనవరి 10

సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం కావేలి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కోహిర్ ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న వయస్సు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరమని రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు, నిర్లక్ష్య డ్రైవింగ్, అధిక వేగంతో నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకపోవడం వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చని సూచించారు.రోడ్డు మీద నడిచేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాదచారులు పాటించాల్సిన నియమాలు, జీబ్రా క్రాసింగ్ వినియోగం, రాత్రివేళల్లో రిఫ్లెక్టర్‌ల ప్రాముఖ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతపై విద్యార్థులు నేర్చుకున్న విషయాలను తమ కుటుంబ సభ్యులకు, గ్రామస్తులకు తెలియజేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, డెక్కన్ టోల్ ప్లాజా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు: తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ హెచ్చరిక

మేకార్తి దినపత్రిక జనవరి 10



బుదేరా: ఎమ్మెల్సీ కవిత అనుచరులు తీన్మార్ మల్లన్నపై చేస్తున్న నిందారోపణలు, బెదిరింపులను తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ మేరకు శుక్రవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం బుదేరాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ మాట్లాడారు.

**ప్రెస్ మీట్ ముఖ్యాంశాలు:**

కవిత అనుచరుల తీరుపై మండిపాటు: నిన్న ఎమ్మెల్సీ కవిత అనుచరులు మీడియా ముందుకు వచ్చి తీన్మార్ మల్లన్నపై పసలేని ఆరోపణలు చేయడం సిగ్గుచేటని రమేష్ యాదవ్ విమర్శించారు. గతంలో జరిగిన దాడులను గుర్తు చేస్తూ భయభ్రాంతులకు గురిచేయాలని చూడటం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు మల్లన్న పోరాటం అజేయం: తీన్మార్ మల్లన్న ఈరోజు బహుజనుల కోసం, బీసీల రాజకీయ అధికారం కోసం, విద్యా, వైద్య రంగాల్లో మార్పు కోసం నిరంతరం పోరాడుతున్నారని ఆయన కొనియాడారు. ప్రజల సమస్యలపై గళమెత్తే వ్యక్తిని అణచివేయడం ఎవరి తరం కాదని స్పష్టం చేశారు.ప్రభుత్వానికి, పోలీసులకు విజ్ఞప్తి: బహిరంగంగా ఒక నాయకుడిపై బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వం, పోలీస్ శాఖ తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వారిని వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. హెచ్చరిక: "ఖబడ్దార్.. తీన్మార్ మల్లన్న జోలికి వస్తే తెలంగాణ రాజ్యాధికార పార్టీ చూస్తూ ఊరుకోదు. రాష్ట్రవ్యాప్తంగా మా పార్టీ శ్రేణులు, మల్లన్న టీం, బహుజనులు, బీసీలు ఏకమై బుద్ధి చెబుతాం" అని రమేష్ యాదవ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల అధ్యక్షులు యూసుఫ్ గారు, మై బెల్లి చాకలి సురేష్ బిస్మిల్లా గొల్ల నర్సింలు నరసింహారెడ్డి గారు మరియు పార్టీ కార్యకర్తలు,

# చోరీ కేసు చేదించిన పోలీసులు.

- నగలు, రికవరీ నిందితుడి రిమాండ్.
- సంక్రాంతికి వెళ్లే ప్రజలు జాగ్రత్తలు వహించాలి.
- మియాపూర్ ఏసిపి శ్రీనివాస్ కుమార్.

మేకార్తి దినపత్రిక జనవరి 10

ఈ నెల 6న పోచారం పరిధిలోని మల్లన్న దేవస్థానంలో జరిగిన చోరీ కి పాల్పడ్డ వ్యక్తిని పటాన్చెరు క్రైమ్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు మియాపూర్ ఎసిపి శ్రీనివాస్ కుమార్ తెలిపారు. శుక్రవారం



పటాన్చెరు పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన చోరీకి సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పటాన్చెరు గొల్ల బస్తి కి చెందిన దండు రవి ఈనెల 6న పోచారం గ్రామ పరిధి మల్లన్న దేవస్థానంలో చోరీకి పాల్పడి అమ్మవారి నగలు చోరీ చేసినట్లు ఏసిపి తెలిపారు. దర్యాప్తులో భాగంగా విచారణ జరపగా నిందితుడు దండు రవి ని తమ కస్టడీకి తీసుకొని విచారణ జరపగా దొంగతనం తానే చేసినట్లు తెలిపినట్లు ఏసీబీ తెలిపారు. చోరీ కి గురైన అమ్మవారి నగలు పూర్తిగా రికవరీ చేసినట్లు నిందితుడిపై పలు పోలీస్ స్టేషన్లలో 30 కేసులు ఉన్నట్లు ఆయన తెలిపారు. నిందితున్ని రిమాండ్ కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా క్రైమ్ సిబ్బందిని మియాపూర్ ఏసిపి శ్రీనివాస్ కుమార్ అభినందించారు. ఈ విలేకరుల సమావేశంలో పటాన్చెరు సీఐ వినాయక్ రెడ్డి, ఎస్సైలు ఆసిఫ్ అలీ, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పండగలకు వెళ్లే వారు సమాచారం ఇవ్వాలి.

**మియాపూర్ ఎసిపి శ్రీనివాస్ కుమార్.**

సంక్రాంతి సందర్భంగా సుమారు పది రోజులు సెలవులు వస్తుండడంతో సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లే ప్రజలు పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇచ్చి తగు జాగ్రత్తలు తీసుకోవాలని మియాపూర్ ఏసిపి శ్రీనివాస్ కుమార్ తెలిపారు. అయితే ఇండ్లకు తాళాలు ఉండడంతో దొంగతనాలు జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రయాణాలు జరుపుకోవాలని ఆయన తెలిపారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో క్యాలెండర్ల పంపిణి

మేకార్తి దినపత్రిక జనవరి 10

కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నూతన సంవత్సరం సందర్భంగా ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో స్టాఫ్ సభ్యులకు 2026 నూతన సంవత్సర క్యాలెండర్లు పంపిణీ చేయబడాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్



సి. హెచ్. రాజేష్ మాట్లాడుతూ సిబ్బందికి నూతన సంవత్సర. శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ సంవత్సరంలో మరింత సేహభావంతో నిబద్ధతతో విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. స్టాఫ్ సభ్యులు క్యాలెండర్లు స్వీకరించి ప్రిన్సిపాల్ కు కృతజ్ఞతలు తెలిపారు .

# కాంగ్రెస్ సేవాదళ్ పరకాల నియోజకవర్గ అధ్యక్షులుగా రవీందర్ గౌడ్

మేకార్తి దినపత్రిక జనవరి 10

కాంగ్రెస్ సేవాదళ్ పరకాల నియోజకవర్గం అధ్యక్షులుగా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్,ని ఎన్నిక చేస్తూ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బచ్చు చందర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆత్మకూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో మమేకమై పార్టీ బలోపేతానికి దశాబ్ద కాలంగా రవీందర్ గౌడ్ కృషి చేస్తున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లాలో ఒకే ఒక్క ఆత్మకూర్



ప్రాథమిక వ్యవసాయ పరస్పర సహకార సొసైటీని సొంతం చేసుకున్న ఘనత రవీందర్ గౌడ్ కి దక్కింది. వీటితోపాటు ఏరుకొండ చారిటబుల్ ట్రస్ట్ ద్వారాఅనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు అందులో భాగంగా దేశమంతా కోవిడ్ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రజలకు విద్యార్థులకు మాస్కులు శానిటైజర్లు వృద్ధులకు బ్రెడ్స్ పండ్లను అందించిప్రజల్లో మంచి గుర్తింపు పొందిన నాయకుడుగా రవీందర్ గౌడ్ పేరు తెచ్చుకున్నాడు. పార్టీ కి చేసిన సేవలను గుర్తించి సేవాదళ్ పరకాల నియోజకవర్గం అధ్యక్షులుగా నియమించింది. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ పార్టీకి తను చేసిన సేవలను గుర్తించి సేవాదళ్ పరకాల నియోజకవర్గం అధ్యక్షులుగా నియమించినందుకుగాను తన ఎన్నికకు సహకరించిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్ష నటరాజన్,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి డిసిసి అధ్యక్షులు కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బచ్చు చందర్ కి కాంగ్రెస్ పరకాల నియోజకవర్గం నాయకులకు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులకు పేరుపేరునా రవీందర్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి ముందు ముందు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని రవీందర్ గౌడ్ తెలియజేశారు.

# విజ్ఞాన జ్యోతి మోడల్ స్కూల్ లో సంక్రాంతి సంబరాలు

మేకార్తి దినపత్రిక జనవరి 10



ఝురాసంఘంలోని విజ్ఞాన జ్యోతి మోడల్ స్కూల్ విద్యార్థులు ముందస్తుగా జరుపుకున్న సంక్రాంతి సంబరాలు విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఈ యొక్క కార్యక్రమంలో భోగిమంటలతో ఆటపాటలతో గాలిపటాలు ఎగరవేస్తూ ఈ యొక్క కార్యక్రమాన్ని కన్నుల విందుగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బి నాగన్న ప్రధానోపాధ్యాయురాలు శ్వేత ఉపాధ్యాయులు నాగమణి సుస్మిత స్వప్న స్రవంతి సాయికుమార్ బి పవన్ కుమార్ జి మల్లయ్య మరియు ఆయాలు పాల్గొన్నారు.

# ఐ స్ ఫ్ ఓ ఎక్సమ్ డిస్ట్రిక్ట్ లెవెల్ గోల్డ్ మెడల్

మేకార్తి దినపత్రిక జనవరి 10

అందోల్ నియోజకవర్గం లోని రైకోడ్ మండలం కర్చల్ గ్రామంలో ఉంటున్న కోట విశ్వాస్ భారత విద్య మందిర్ స్కూల్ సంగారెడ్డి లో 9వ తరగతి చదువుతున్నాడు. ఇటీవల నిర్వహించిన ఐ ఎస్ ఎఫ్ ఓ యూనివర్సిటీ వారు నిర్వహించిన ఎగ్జామ్ లో గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. విశ్వాస్ గోల్డ్ మెడల్ సాధించడంతో గ్రామంలో తల్లిదండ్రులు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

- సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

మేకార్తి దినపత్రిక జనవరి 10

పరకాల మున్సిపాలిటీలో జరగబోయే ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించి బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గాదే ప్రభాకర్ రెడ్డి పరకాల పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు.రెండో వార్డులో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యలు ఎజెండకు రావాలన్న పరిష్కారం కావాలన్నా సిపిఎం అభ్యర్థులు గెలిస్తేనే అది సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే పట్టణంలో ఉన్న ప్రధాన సమస్యల పైన సిపిఎం నిరంతరం పోరాటం చేస్తుందని అనే గుర్తు చేశారు పోరాటం చేస్తున్న వారికి ఓటు ద్వారా అధికారం ఇస్తే మరిన్ని సమస్యల పరిష్కారం కోసం పోరాటం



నిర్వహిస్తామని ఆయన ప్రజలను కోరారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి పేదలు కష్టజీవులు నష్టం చేసే అనేక చర్యలు చేపడుతుందని ఆయన మండిపడ్డారు ఉపాధి హామీ చట్టానికికి తోట్లు పొడిచి పథకంగా మార్చారని ఆయన అన్నారు ధరల పెరుగుదల మహిళల మీద దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని ఆయన మండిపడ్డారు అందుకే ఎన్నికల్లో బిజెపిని ఓడించి సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు

ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోట్ల చక్రపాణి నాయకులు మడికొండ ప్రశాంత్ బొచ్చు ఈశ్వర్ బొచ్చు రాజు దశకుటి కిరణ్ మహిళలు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేతలకు బహుమతులు అందజేత

మేకార్తి దినపత్రిక జనవరి 10

మండల కేంద్రంలో ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ గత కొద్దిరోజులుగా నిర్వహించడం జరిగింది ఫైనల్ మ్యాచ్లో జరా సంఘం వర్సెస్ దిగ్వాల్ క్రికెట్ జట్లు పాల్గొనడం జరిగింది. మన రన్నర్ గా జరా సంఘం విజేతగా నిలవడం తో సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్



ఆలయ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్ మరియు యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి అధ్యక్షులు నరేష్ గౌడ్ మాజీ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్ బొప్పాన్ పల్లి సర్పంచ్ అమృత్ కొల్లూరు సర్పంచ్ శివరాజ్ మేదపల్లి ఉప సర్పంచ్ మజార్ బొప్పన్ పల్లి ఉప సర్పంచ్ రాములు మాజీ సర్పంచులు కాంగ్రెస్ యువ నాయకులు అభిలాష్ రెడ్డి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# నగర కార్పొరేషన్ ఎన్నికలపై మహిళా కాంగ్రెస్ సమీక్ష

- రజిత రెడ్డి నేతృత్వంలో వ్యూహాత్మక సమావేశం

మేకార్తి దినపత్రిక జనవరి 10

రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత రెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల సన్నాహకాలు, పార్టీ బలోపేతంపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ హాజరయ్యారు. మహిళా కాంగ్రెస్



శ్రేణులు ఎన్నికల్లో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా రజిత రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో మహిళా నాయకులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, అర్హత, నిబద్ధత ఉన్న మహిళలకు అవకాశాలు కల్పించాలని ఆమె పార్టీ నాయకత్వాన్ని కోరారు. ఎన్నికల్లో విజయం సాధించాలంటే బూత్ స్థాయి నుంచి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో చురుగ్గా పాల్గొనాలని రజిత రెడ్డి సూచించారు. మహిళల శక్తిని సమర్థంగా వినియోగిస్తే కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన ఆధిక్యం లభిస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ, రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి డివిజన్‌లో పటిష్టమైన కార్యాచరణ చేపట్టి ప్రజల్లో పార్టీ విశ్వసనీయతను పెంచాలని సూచించారు. సమిష్టి కృషితో కరీంనగర్ కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగరవేసి మేయర్ పీఠాన్ని దక్కించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తమ పరిధిలోని రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, ఎన్నికల వ్యూహాలపై అభిప్రాయాలు వెల్లడించారు. త్వరలోనే విస్తృత స్థాయి సమావేశాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో నగర మహిళా కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోతుగల్ గ్రామంలో 5సంవత్సరాల క్రితం త్రాగునీరు సరఫరా మిషన్ భగీరథ ద్వారా పైపులు సరఫరా చేయబడ్డాయి.

మేకార్తి దినపత్రిక జనవరి 10



అయితే అధికారులు మరియు కొంత మంది ప్రజాప్రతినిధులు ఈ పైపులను పూర్తిగా వినియోగించకుండా పాత పైపులనే మిషన్ భగీరథ పనిలో ఉపయోగించి మిగిలిన కొత్త పైపులను రహస్యంగా ఒక ప్రైవేటు స్థలంలో దాచిపెటరని సమాచారం. ఈ వ్యవహారంలో పాల్గొన్న అధికారులు మరియు సంబంధిత వ్యక్తులు తమ అధికార దుర్వినియోగంతో గ్రామ ప్రజలను బెదిరించి నిజాలు బయటపడకుండా అడ్డుకుంటున్నారు. ఇట్టి ప్రజల సొమ్ము దుర్వినియోగం చేసి అక్రమంగా సంపాదించికున్న వారిపైన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం . ఈ విషయం జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్తాం ప్రజా సొమ్ము అధికార దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము...

# సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న యువ నాయకుడు హరిప్రసాద్

- బూజునూరు గ్రామానికి గర్వకారణంగా నిలుస్తున్న ఎన్ఆర్ఐ

మేకార్తి దినపత్రిక జనవరి 10

ఇల్లంతకుంట మండలం బూజునూరు గ్రామానికి చెందిన యువ నాయకుడు, ఎన్ఆర్ఐ సరిగోమ్ముల హరిప్రసాద్ సేవా భావంతో ముందుకు సాగుతూ గ్రామ ప్రజల మనసులు గెలుచుకుంటున్నారు. విదేశాల్లో స్థిరపడినా, తన మట్టి మీద ప్రేమను మరచిపోకుండా ఎన్నో సామాజిక కార్యక్రమాల్లో ముందుండి నడుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామంలోని నిరుపేద కుటుంబాలు, నిరుద్యోగ యువతకు భరోసాగా నిలుస్తూ, పేద విద్యార్థులకు సైకిళ్లు, స్కూల్ బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేసి వారి చదువుకు ప్రోత్సాహం అందిస్తున్నారు. అలాగే ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు తన వంతు ఆర్థిక సహాయం అందిస్తూ మానవత్వానికి అర్థం చెబుతున్నారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు



సాగుతున్న హరిప్రసాద్‌ను గ్రామ ప్రజలు ప్రశంసిస్తున్నారు. మాటలకే పరిమితం కాకుండా చేతలతో సేవ చేస్తున్న యువ నాయకుడిగా హరిప్రసాద్ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.

## జన్మదిన వేడుక కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి .

మేకార్తి దినపత్రిక జనవరి 10



నియోజకవర్గం కంగ్టి మండలం దెగుల్ వాడి గ్రామం చెందిన అప్తుడు మేనల్లుడు నూతన సర్పంచ్ రాహుల్ రెడ్డి గారి జన్మదిన వేడుకలో పాల్గోని శాలువా పూలమాల వేసి కేక్ కటింగ్ చేపించి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గారు వారితో పాటు సీనియర్ కాంగ్రెస్ నేత మాజీ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బసిరెడ్డి .శివాజి మాజీ సర్పంచ్.. మారుతీ రెడ్డి. వెంకట్ రెడ్డి. సూర్యకాంత్.శంకర్.సురేష్. లక్ష్మణ్.. శ్రీనివాస్ రెడ్డి అంబఱ జిల్లా ఉపాధ్యక్షులు ..బీ రాజు.ఇస్మాయిల్ . వెంకన్న సెట్ తదితరులు పాల్గొన్నారు.

# వాలిడేషన్ ఆఫ్ పెన్షన్ చట్టం రద్దు చేయాలి

**– టా.ప్ర, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్**

మేకార్తి దినపత్రిక జనవరి 10

కేంద్ర ప్రభుత్వం తీసుకురావాలని భావిస్తున్న వాలిడేషన్ ఆఫ్ పెన్షన్ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బీఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ అసోసియేషన్ కరీంనగర్ ఆధ్వర్యంలో పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట భారీ మాస్ ధర్నా నిర్వహించారు. జాతీయ స్థాయి పెన్షనర్ల సమన్వయ కమిటీ, పౌర పెన్షనర్ల సంఘాల వేదిక పిలుపుమేరకు ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బీఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గర్రెపల్లి రాజమౌళి నాయకత్వం వహించగా, ధర్నా అనంతరం బీఎస్ఎన్ఎల్ ఉప ప్రధాన నిర్వాహక అధికారి పొన్నం అజయ్‌కు పెన్షనర్ల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ, సంవత్సరాల తరబడి ఉద్యమించి సాధించుకున్న పెన్షన్ హక్కులను దెబ్బతీసేలా కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ల బిల్లు--2025లో భాగంగా వాలిడేషన్ ఆఫ్ పెన్షన్ చట్టాన్ని తీసుకురావడం తీవ్రంగా ఖండనీయమన్నారు. ఈ చట్టం అమలైతే పెన్షనర్లను రెండు వర్గాలుగా విభజించి, 2025 డిసెంబర్ 31 నాటికి పదవీ విరమణ పొందిన పెన్షనర్లకు భవిష్యత్తులో ఎలాంటి పెన్షన్ పెరుగుదల లేకుండా చేసే ప్రమాదం ఉందని తెలిపారు. ఇలాంటి అన్యాయమైన బిల్లును వెంటనే



ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లతో పాటు బీఎస్ఎన్ఎల్ పెన్షనర్లకు కూడా వేతన సవరణ వర్తింపజేయాలని కోరారు. ఎనిమిదవ వేతన సవరణ సంఘాన్ని తక్షణమే ఏర్పాటు చేసి 2026 జనవరి నుంచి వేతన సవరణ అమలు చేయాలని, కమ్యూటేషన్ రికవరీ కాలాన్ని 12 సంవత్సరాలకు తగ్గించాలని అన్నారు. 65 సంవత్సరాల నుంచే అదనపు పెన్షన్ అమలు చేయాలని, ఈపీఎస్ పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ. 9,000గా నిర్ణయించాలని, నాలుగు కార్మిక చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్పీఎస్, యూపీఎస్ పెన్షన్ విధానాలను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించేలా ఎనిమిదవ వేతన సవరణ సంఘం సిఫారసులు చేయాలని కోరుతూ, పెన్షనర్లు ఎలాంటి ఆందోళన లేకుండా సమాజంలో గౌరవంగా జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో టా.ప్ర కరీంనగర్ జిల్లా కోశాధికారి ఇరువంటే తిరుమలయ్య, బీఎస్ఎన్ఎల్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. ఆదినారాయణతో పాటు జి. అంబరీష్, సిహెచ్. రాములు, ఎస్. భద్రయ్య, ఐ. సుదర్శన చారి, కే. స్వామిరెడ్డి, సిహెచ్. సత్యనారాయణ, వి.వి. గిరి, వి. సహదేవ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కలెక్టర్ ఆదేశాల మేరకు వంచునగిరి కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్ తనిఖీ



మేకార్తి దినపత్రిక జనవరి 10

కలెక్టర్ మేడం ఆదేశాల మేరకు మండల పరిధిలోని వంచునగిరి కేజీబీవీ తో పాటు మోడల్ స్కూల్ హాస్టల్‌ను అధికారులు పరిశీలించారు. హాస్టల్ పరిసరాల పరిశుభ్రత, కిచెన్--స్టోర్ మెయింటెనెన్స్, డార్మెట్రీలు, క్లాస్‌రూమ్‌ల ఫ్లోరింగ్, లైట్లు, వైర్ల స్థితి, కిటికీలు సక్రమంగా ఉన్నాయా లేదా అన్న అంశాలను పరిశీలించారు. బాలికల హాస్టల్స్ కావడంతో టాయిలెట్లు, నీటి సరఫరా నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన సూచనలు చేశారు. లోపాలు ఉన్న చోట తక్షణమే సరిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిప్యూటీ సీఈఓ వసుంధర, మండల స్పెషల్ ఆఫీసర్ సురేష్, ఎంఆర్వో రియాజుద్దీన్, ఎంపీడీఓ కృష్ణవేణి, ఎంఈఓ ఎస్.రవీందర్, సీఆర్పీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా పర్యటనకు బయల్దేరిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావుకు ఘన స్వాగతం

మేకార్తి దినపత్రిక జనవరి 10



ములుగు జిల్లా పర్యటనతో పాటు శ్రీ మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర పర్యటన కార్యక్రమానికి వెళ్తున్న భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావుని వరంగల్‌లోని ఎన్ఎస్ఆర్ హోటల్‌లో బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు, కొత్తగూడెం జిల్లా ఇంచార్జి డాక్టర్ పెసర్ విజయ చందర్‌రెడ్డి, పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్‌రావు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్‌రెడ్డి, దామెర మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి సూర చందర్, గండు ముఖేష్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పావుడాల మధుకర్‌తో పాటు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు. ములుగు జిల్లా పర్యటన, మేడారం జాతర సందర్భంగా చేపట్టనున్న కార్యక్రమాలపై ఈ సందర్భంగా పార్టీ నాయకులు రాష్ట్ర అధ్యక్షుడితో చర్చించారు. పార్టీ బలోపేతం, ప్రజాసమస్యలపై పోరాటం కొనసాగుతుందని నాయకులు పేర్కొన్నారు.

ఖమన లో గొర్రెలకు , మేకలకు చర్మ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

## ఉచిత శిక్షణకు రేపే చివరి తేదీ

మేకార్తి దినపత్రిక జనవరి 10



బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో (అంతర్జాతీయ స్కాలర్షిప్) కోసం ఉచిత శిక్షణా దరఖాస్తులు ఈ నెల 10వ తేదీ వరకు చేసుకోవాలని స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ శుక్రవారం తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను

www.bcstudycircle.cgg.gov.in

చేసుకోవాలని చెప్పారు. అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసిన రాంపూర్, సూర్య తండ సర్పంచులు

మేకార్తి దినపత్రిక జనవరి 10

తెలంగాణ రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖని రాంపూర్ గ్రామ సర్పంచ్ రడం భరత్, సూర్య తండ గ్రామ సర్పంచ్ బానోతు రాఘవేంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన కీలక ప్రాజెక్టులపై చర్చించారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల అభివృద్ధి, గ్రామీణ రహదారులు, తాగునీటి సరఫరా, పారిశుధ్యం వంటి సమస్యలను సర్పంచులు మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై మంత్రి కొండా సురేఖ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత శాఖల ద్వారా అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం--ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే గ్రామాల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని సర్పంచులు తెలిపారు. మంత్రివర్యులను నేరుగా కలసి ప్రజా సమస్యలను వివరించిన ఈ భేటీ రాంపూర్, సూర్య తండ గ్రామాల అభివృద్ధికి కీలకంగా మారుతుందని, అభివృద్ధి పనులకు మరింత వేగం వస్తుందనే ఆశాభావాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

## పరకాల మున్సిపల్ ఎన్నికలు:

**– సిపిఎం అభ్యర్థుల గెలుపుతోనే ప్రజా సమస్యలకు పరిష్కారం**

మేకార్తి దినపత్రిక జనవరి 10



పరకాల మున్సిపాలిటీలో జరగనున్న ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించి బీజేపీని ఓడించాలని సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి గాదే ప్రభాకర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు పరకాల పట్టణంలోని రెండో వార్డులో జరిగిన సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ప్రజా సమస్యలు ఎజెండాగా మారాలంటే, వాటికి పరిష్కారాలు కావాలంటే సిపిఎం అభ్యర్థుల గెలుపే మార్గమని ఆయన స్పష్టం చేశారు. పట్టణంలో నెలకొన్న ప్రధాన సమస్యలపై సిపిఎం నిరంతరం పోరాటం చేస్తోందని గుర్తుచేశారు. పోరాటం చేస్తున్న పార్టీకే ప్రజలు ఓటు ద్వారా అధికారం ఇవ్వాలని కోరారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేదలు, కష్టజీవులపై భారంగా మారిన విధానాలను అమలు చేస్తోందని ఆయన విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేశారని, ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మహిళలపై దాడులు, దౌర్జన్యాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఈ ఎన్నికల్లో బీజేపీని ఓడించి సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోట్ల చక్రపాణి, నాయకులు మడికొండ ప్రశాంత్, బొచ్చు ఈశ్వర్, బొచ్చు రాజు, దశకుటి కిరణ్‌తో పాటు మహిళలు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో నిషేధిత గుట్కా, అంబర్ పట్టివేత



మేకార్తి దినపత్రిక జనవరి 10

ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత పొగాకు ఉత్పత్తుల రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. గూడెపాడు సెంటర్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో ఎరుపు రంగు స్కూటీపై వస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను గమనించి వెనుదిరిగి పారిపోవడానికి ప్రయత్నించారు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే వారిని అడ్డుకొని తనిఖీ చేపట్టారు. స్కూటీపై ఉన్న నాలుగు సంచుల్లో తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన అంబర్, గుట్కా పొగాకు ఉత్పత్తులు ఉన్నట్లు గుర్తించారు. వాటి విలువ సుమారు రూ. 21 వేలుగా అంచనా వేశారు. విచారణలో నిందితులు నారాల గోవింద్ (29), తండ్రి శ్రీవాస్, హుజూరాబాద్‌కు చెందినవాడిగా, అలాగే అతని భార్య ఎండీ అఫ్సరాబేగం హుజూరాబాద్ నివాసులుగా పోలీసులు గుర్తించారు. మేడారం ప్రాంతంలో విక్రయించేందుకు నిషేధిత పొగాకు ఉత్పత్తులను తరలిస్తున్నట్లు వారు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం పంచనామా నిర్వహించి, నిందితులను అరెస్టు చేసి, గుట్కా--అంబర్‌తో పాటు స్కూటీని స్వాధీనం చేసుకున్నట్లు ఆత్మకూర్ ఎస్‌హెచ్‌ఓ తెలిపారు. నిందితులపై చట్టప్రకారం కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

## పటాన్ చేరు ఆర్సిపురం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఖాబ్రా) శ్రీనివాస్ కుమార్ పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలిశారు.

మేకార్తి దినపత్రిక జనవరి 10

శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు సీఐ వినాయక్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ లాలు నాయక్, పాల్గొన్నారు.


## జన్మదిన వేడుక కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి .

మేకార్తి దినపత్రిక జనవరి 10

నియోజకవర్గం కంగ్టి మండలం దెగుల్ వాడి గ్రామం చెందిన అప్తుడు మేనల్లుడు నూతన సర్పంచ్ రాహుల్ రెడ్డి గారి జన్మదిన వేడుకలో పాల్గోని శాలువా పూలమాల వేసి కేక్ కటింగ్ చేపించి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గారు వారితో పాటు సీనియర్ కాంగ్రెస్ నేత మాజీ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బసిరెడ్డి .శివాజి మాజీ సర్పంచ్.. మారుతీ రెడ్డి. వెంకట్ రెడ్డి. సూర్యకాంత్.శంకర్.సురేష్. లక్ష్మణ్.. శ్రీనివాస్ రెడ్డి అంబఱ జిల్లా ఉపాధ్యక్షులు ..బీ రాజు.ఇస్మాయిల్ . వెంకన్న సెట్ తదితరులు పాల్గొన్నారు.





## కలెక్టర్ ఆదేశాల మేరకు వంచునగిరి కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్ తనిఖీ





మేకార్తి దినపత్రిక జనవరి 10

కలెక్టర్ మేడం ఆదేశాల మేరకు మండల పరిధిలోని వంచునగిరి కేజీబీవీ తో పాటు మోడల్ స్కూల్ హాస్టల్‌ను అధికారులు పరిశీలించారు. హాస్టల్ పరిసరాల పరిశుభ్రత, కిచెన్--స్టోర్ మెయింటెనెన్స్, డార్మెట్రీలు, క్లాస్‌రూమ్‌ల ఫ్లోరింగ్, లైట్లు, వైర్ల స్థితి, కిటికీలు సక్రమంగా ఉన్నాయా లేదా అన్న అంశాలను పరిశీలించారు. బాలికల హాస్టల్స్ కావడంతో టాయిలెట్లు, నీటి సరఫరా నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన సూచనలు చేశారు. లోపాలు ఉన్న చోట తక్షణమే సరిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిప్యూటీ సీఈఓ వసుంధర, మండల స్పెషల్ ఆఫీసర్ సురేష్, ఎంఆర్వో రియాజుద్దీన్, ఎంపీడీఓ కృష్ణవేణి, ఎంఈఓ ఎస్.రవీందర్, సీఆర్పీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


## సంక్రాంతి ముగ్గుల పోటీలు -- ఆహ్వానం

మేకార్తి దినపత్రిక జనవరి10 సిద్ధిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్

16 వ వార్డ్ కౌన్సిలర్ బర్ల నిర్మల-మల్లికార్జున్ అన్న ఆధ్వర్యంలో సిద్ధిపేట
16వ్ట్ర వార్డు మహిళ మణులందరికి హృదయపూర్వక ఆహ్వానం
తేదీ: 12 జనవరి 2026 (సోమవారం)
సమయం: ఉదయం 10:30 గంటలకు
స్థలం: ఎల్లమ్మ గుడి వెనకాల. ఖాళీ స్థలంలో
బహుమతులు
మొదటి బహుమతి -- ?5000
రెండవ బహుమతి -- ?2,500
మూడవ బహుమతి -- 1,500
ముఖ్య గమనిక:-ముగ్గుల పోటీలో పాల్గొన్నా ప్రతి మహిళా కి ఒక గిఫ్ట్ ఇవ్వబడును
వివరాల కోసం సంప్రదించండి:బర్ల మల్లికార్జున్ 98484 43579
నియమాలు:
ముగ్గులకు కావాల్సిన రంగులు వారే తెచ్చుకోవాలి
ఒక్కరే ముగ్గు వేయాలి (ఒకరిని మాత్రమే సహాయకులుగా తీసుకోవచ్చు)
గంటన్నర సమయంలో ముగ్గు పూర్తి చేయాలిఈకార్యక్రమంకు ముఖ్య అతిధిగా,న్యాయ నిర్ణేతల గా మన మున్సిపల్ ఛైర్పర్సన్ కడవేర్గు మంజుల రాజానర్సు,, వైస్ చైర్మన్ జె కనకరాజు,,, మున్సిపల్ కమీషనర్ వా అశ్రీత్ కుమార్ , డి వై ఇంజనీర్ మేడం ప్రేరణ పాండ్య,, బర్ల నిర్మల మల్లికార్జున్ 16 వార్డ్ కౌన్సిలర్ గారు వస్తున్నారు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు


PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com